



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం | 24 జులై 2025 | పేజీలు 8

# త్రివర్ణ పతాకానికి 'సెల్యూట్'



నగరంలో 3600 అడుగుల త్రివర్ణ పతాకంతో దేశభక్తి ర్యాలీ

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక ప్రదర్శన

జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య సేవలను స్మరించుకుందాం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్


తల్లి జన్మనిస్తే హెల్మెట్‌తో పునర్జన్మ: ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ ఇంజర్నేషల్ ఆధ్వర్యంలో ఒంగోలులో భారీ జాతీయ జెండా ప్రదర్శన చేపట్టారు. ప్రెసిడెంట్ ఎరుకుల్లా రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ శిద్ధా వెంకట సూర్య ప్రకాష్‌రావు, ఇతర సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక



ప్రజలు, వివిధ పాఠశాలలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ గ్రౌండ్ నుంచి అద్దంకి బస్టాండ్ వరకు సుమారు 3600 అడుగుల పొడవైన జాతీయ జెండాతో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జాతీయ జెండాను తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించడం మనకు గర్వకారణమని, మన ఆంధ్ర ప్రాంతానికి చెందిన మహోన్నత వ్యక్తికి ఇలాంటి గొప్ప ఘనత దక్కిందని,

మిగతా 8లో



## సీఎంను కలసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా కనిగిరి నియోజకవర్గంలో సీసీ రోడ్లు, తాగునీరు, ఆర్‌అండ్‌బి రోడ్లు, డ్రెయిన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. నిధులు మంజూరుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు.

## 'హరిహర వీరమల్లు' ఘన విజయం సాధించాలి

సినిమా విడుదల సందర్భంగా ఒంగోలులో కూటమి నేతల భారీ ర్యాలీ

రవిప్రియ మాల్‌లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దామచర్ల, షేక్ రియాజ్, కంది రవిశంకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: డిప్యూటీ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఘన విజయం సాధించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆకాంక్షించారు. హరిహర వీరమల్లు విడుదల సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ నాయకులు కంది రవిశంకర్ ఆధ్వర్యంలో

మిగతా 8లో

## ఇంటింటికి సంక్షేమం.. గ్రామాల్లో అభివృద్ధి చేశాం

### నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్ న్యూస్: ఏడాది పాలనా కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించిందని, ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. సుపరిపాలనలో తొలి




అడుగులో భాగంగా నియోజకవర్గంలోని మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో బుధవారం సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి కార్యక్రమాన్ని

మిగతా 8లో

## పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించడంతో పాటు డ్రైనేజీల శుభ్రత ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఒంగోలు నగరంలో కోటవీధి, బలరాంకాలనీ, మిలటరీకాలనీ, దిబ్బలరోడ్డు తదితర ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య నిర్వహణను ఆమె పరిశీలించారు. తొలుత బాపూజీ కాంప్లెక్స్ ఎదురగా వున్న కోటవీధిని సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడుతూ వారానికి ఎన్ని రోజులు

మిగతా 8లో

డ్రైనేజీల శుభ్రత ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

నగరంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



4 లో...

రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తా: ఎమ్మెల్యే వేగేశన



7 లో...

నల్లబర్లీ పొగాకు పంట సాగు నిషేధం: కలెక్టర్

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## ఆంగ్లేయులకు సింహ స్వప్నం ఆజాద్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రించి, వారికి సింహ స్వప్నం గా మారారు చంద్రశేఖర్ ఆజాద్ అని తెలియజేశారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. చంద్రశేఖర్ ఆజాద్ 119 వ జయంతి సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఫోరం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి సాయిబాబు మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న తొలి సాయిధ పోరాట యోధుడని లాలా లజపతి రాయ్ మృతికి కారణమైన ఆంగ్లేయ అధికారులపై ప్రతీకారం తీర్చుకొని, భారతీయుల సత్తా చాటారు. ఫోరం సభ్యులు న్యాయవాదులు జమృద్ భాష, టీ భాస్కర్ రావు , ఆనంద్, షేక్ బాజీ, చంద్రబాబు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దుండివారిపాలెంలో పొలం పిలుస్తోంది

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పైరు నీట మునిగినట్లయితే రైతులు తక్షణమే నీరు పోవడానికి కాలువలు తీసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన రైతుల జాబితా అన్ని రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించారని, ఇంకా అర్హులైన రైతులు ఉంటే వెంటనే రేపటిలోగా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ కలిగి, పొలానికి ఆధార్ లింక్ ఉండే రైతులు ఇప్పుడు ఈ పథకానికి అర్హులని తెలిపారు. కౌలు దారులు వ్యవసాయ శాఖ ద్వారా అమలు అయ్యే పథకాలు వర్తించాలన్నా, అన్నదాతా సుఖీభవ పడాలన్నా, పంట నమోదు చేసుకోవాలన్నా, వ్యవసాయ రుణాలు పొందాలన్నా కౌలు కార్డు తప్పనిసరి అని సూచించారు. రైతులు అందరూ తప్పనిసరిగా పంటల బీమా ఆగస్టు 15 వ తారీఖు లోపల రైతు సేవా కేంద్రాలలో లేదా కామన్ సర్వీసు సెంటర్లలో పంటల బీమాకి సంబంధించిన ప్రీమియం కట్టుకోవాలని, దానికి గాను పంట విస్తీర్ణానికి సంబంధించిన సర్టిఫికేట్ వ్యవసాయ సిబ్బంది దగ్గరనుంచి పొంది ఉండాలని సూచించారు. పంట నమోదు ప్రక్రియ మొదలయిందని, రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.



## కాల పరిమితి దాటిన బీరు అమ్మితే చట్టపరమైన చర్యలు: ఎక్సైజ్ రవి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపుల లైసెన్స్ దారులు కాల పరిమితి దాటిన బీరు బాటిల్స్ అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఏ రవి తెలియజేశారు.బుధవారం ఎక్సైజ్ కార్యాలయంలో షాపు లైసెన్స్ దారులు, నౌకర్ నామాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నాణ్యమైన మద్యం అందించాలని సదుద్దేశంతో చర్యలు తీసుకుంటుం దన్నారు.అందులో భాగంగా ప్రత్యేకంగా బీరు విక్రయించే సమయంలో బాటిల్ పై కాలపరిమితిని తనిఖీ చేయాల్సి ఉంటుందన్నారు.దానికి వ్యతిరేకంగా కలపరిమితి దాటిన బీరు బాటిల్స్ విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ సందర్భంగా లైసెన్స్ దారులకు తగు సూచనలు అందజేశారు. ఆయనతోపాటు ఎక్సైజ్ ఎస్ ఐ శ్రీకాంత్,సిబ్బంది ఉన్నారు.

# అక్షర ఆంధ్ర నిర్వహణ విజయవంతం చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చేందుకు అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత పెంపుకు బహుశాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో వయోజన విద్యా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. ఉల్లాస్ – అక్షర ఆంధ్ర కార్యక్రమంలో జీవితాంతం నేర్చుకునే అవకాశాల కల్పన కోసం కేంద్ర ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. మానవ కేంద్రితంగా ఉల్లాస్‌ను అమలు చేయాలని కలెక్టర్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యత సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన చెప్పారు. అక్షర ఆంధ్ర అమలులో వాలంటీర్లు , ఉపాధ్యాయులు, విద్యాసంస్థల పాత్ర కీలకమని ఆయన అన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం పటిష్టంగా నిర్వహించడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. అక్షర జిల్లాలో –పి 4 మార్గదర్శకులతో గ్రామాలలో ఉన్న నిరక్షరాసులను మ్యాపింగ్ చేయాలన్నారు. నిరక్ష్యరాస్యులపై మార్గదర్శకుల పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాలపరిమితి ముగిసిన మద్యం అమ్మవద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: కాలపరిమితి ముగిసిన మద్యం అమ్మ వద్దు అంటూ మద్యం దుకాణదారులకు జిల్లా ప్రొబిషన్ – ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బాపట్ల డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల ఏ 4 బార్ లైసెన్సీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు నాణ్యమైన మద్యం సరఫరాకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అని కల్తీ మద్యం గురించి ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్న యెడల డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి కి తెలియజేయాలన్నారు.లిక్కర్ /బీర్ బాటిల్స్ అమ్మేటప్పుడు తప్పనిసరిగా మీరు బాటిల్ యొక్క కాలపరిమితిని పరిశీలించాలని కాలపరిమితి దాటినా బాటిల్స్ అమ్మితే అది చట్టరీత్యా నేరమాని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అయన హెచ్చరించారు. దీనికి సంబంధించి ఎవరికైనా అనుమానాలు ఉన్న, ఏదైన సమాచారం తెలిసిన యెడల వారు కంట్రోల్ రూమ్ నెం. 14405 కి కానీ బాపట్ల జిల్లా డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి 9849990288 నెంబర్ కి సమా చారం ఇవ్వవలసినదిగా కోరడమైనది. ఈ సమావేశంలో లైసెన్సీలు, బాపట్ల ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక, సబ్ ఇన్స్పెక్టర్లు డి.ప్రభుదాస్ మరియు ఎస్.మౌనిక పాల్గొన్నారు.

## పౌరుషానికి ప్రతీక ప్రకాశం




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రుల ధైర్య సాహసాలకు, పౌరుషానికి ప్రతీక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం అని ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డివిఆర్ మూర్తి అన్నారు. బుధవారం ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంయుక్తంగా నిర్వహించిన స్మారక ఉపన్యాస కార్యక్రమంలో' ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం విసి డి వి ఆర్ మూర్తి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం చూపిన తెగువ జాతీయస్థాయిలో ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపును, కీర్తి ప్రతిష్టలను ఆర్జించి పెట్టింది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘమైనది. ఆయన త్యాగం నిరూపమానమైనది. ఆయన సాహసం అవధులు లేనిదని వివరించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి, ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ అధ్యక్షులు టి మోహన్ రావు, కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సి పాల్ డబ్ల్యూ ఏ జి కె మూర్తి, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, రైస్ మిలర్స్ జిల్లా అధ్యక్షులు బి వి రత్న గుప్త, నాయకులు యూ వి రామారావు విశ్రాంత అధ్యాపకులు శాంతారామ్, బార్ అధ్యక్షులు అవినాష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు బందా బాబు, న్యాయవాదులు భానుప్రకాష్, కె.రవి బాబు, సీతారామాంజనేయులు, చలపతి రావు చిత్రకారుడు జి వి,మానం అప్పారావు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు గర్నెపూడి వెంకటేశ్వర్లు,అబ్దుల్ కలాం, ఇక్కుర్తి శ్రీనివాస రావు, కోన ఫాలోవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: మనిషి జీవనానికి మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.సాజిద్ పాషా సూచించారు.బుధవారం తల్లికి ఒక మొక్క నాటే కార్యక్రమం విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ నిర్వహించారు.నెహ్రూ యువక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ దేవి రెడ్డి కిరణ్మయిరెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఇచ్చిన సందేశం మేరకు అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ రేపల్లె వారి నిర్వహణలో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు తల్లికి ఒక మొక్క నాటే కార్యక్ర మం ప్రతిజ్ఞ ర్యాలీ విద్యార్థిని విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సాజిద్ పాషా మాట్లాడుతూ మొక్కలు పెంచడం వల్ల మనకు కావలసిన ఆక్సిజన్ అందుతుందని వాతావరణ కాలుష్యం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు తమ గృహాలు చుట్టూ మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అహమదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ సయ్యద్ తాహిర్ అహ్మద్, కళాశాల డైరెక్టర్ రిజ్వానా కళాశాల అధ్యాపకులు అనిల్ కుమార్, శశి కుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేయాలి

కొల్లూరు మేజర్ న్యూస్ ప్రభుత్వ ఉద్యోగులు సేవా దృక్పథంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుందని కొల్లూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మురాల.రాంబాబు అన్నారు,కొల్లూరు మండలం పరిషత్ కార్యాలయంలో కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ గా నాలుగున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన విజయలక్ష్మి,నూతనంగా కొల్లూరు సెక్టార్ ఐసిడియస్ సూపర్వైజర్ గా బాధ్యతలు తీసుకున్న రజనీలకు కొల్లూరు, అనంతవరం సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మురాల రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తే ప్రజలలో గుర్తింపు ఉంటుందన్నారు.కార్యకర్తలు సూపర్వైజర్ విజయలక్ష్మిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై స్పందించాలన్నారు. కార్యకర్తలు ప్రజలతో మమేకమై కేంద్రాల నిర్వహణ పట్ల బాధ్యతగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందాలన్నా రు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,నీరజ, ఆదిలక్ష్మి, నగరాజకుమారి,రాజ్యలక్ష్మి,వనజ,కాశీ విశాలాక్షి,పద్మ,బాల త్రిపుర సుందరి,వింద్యారాణి,నాంచారమ్మ పాల్గొన్నారు.



## అగ్ని బాధితుడికి ఆర్థిక సాయం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన బాధితునికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందించినట్లు మండల గౌడ అధ్యక్షులు అనగాని ఏడుకొండలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన లుక్కా సీతారామయ్య పూరిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. అతను పేదవాడవుటచే అతనికి గుంటూరు,జిల్లా గీత బందు సేవా ట్రస్ట్ అధ్యక్షులు వీరంకి.రంగారావు గౌడ సంఘ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గీత బంధు సేవా ట్రస్ట్ సభ్యులు అనగాని ఏడుకొండలు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ రావు,బొర్రా సాంబయ్య,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలో ఆధునీకరణ పనులకు శ్రీకారం

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని జిల్లా గ్రంధాలయ సంస్థలో 73లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇంచార్జి ఆర్. గోపాల క్రిష్ణ తెలిపారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశం, జిల్లా గ్రంధాలయ సంస్థ సెస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంధాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుచున్నద న్నారు. అందులో భాగంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో 73 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ ఆధునీకరణ పనులకు గాను తొలి విడతగా రూ 23 లక్షల రూపాయల నిధులను కూడా మంజూరు చేసినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ రూపంలో కలెక్ట్ చేసే లైబ్రరీ సెస్ మొత్తాలను సంబంధిత నగర పాలక సంస్థలు, గ్రామ పంచాయతీలు వెంటనే జిల్లా గ్రంధాలయ సంస్థకు బకాయిలు లేకుండా చెల్లించేలా చర్యలు తీసు కోవాలని జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీష నర్లను, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ వారీగా పెండింగ్‌లో



వున్న లైబ్రరీ సెస్ బకాయిలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. దిన, వార పక్ష, మాస పత్రికల వివరాలు, వివిధ పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాల వివరాలను ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శివా రెడ్డి, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, పబ్లిక్ హెల్త్ ఈఈ శ్రీనివాస సంజయ్, ఆడిట్ అధికారి రమేష్, ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని అన్నీ మునిసిపాలటీల కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులకు టీడీపీ హామీ



పామూరు, మేజర్‌న్యూస్: పీ4 లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని బొట్లగూడూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో రాష్ట్ర టీడీపీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో ఎవ్వరికి అన్యాయం జరగకూడదు. ప్రతి కుటుంబానికి న్యాయం జరగాలి. సీఎం నారా చంద్రబాబు పాలనలో ఎప్పుడు లాంటి పనుల్లో పారదర్శకత ఉండేది. మళ్లీ అదే విశ్వాసాన్ని ప్రజల్లోకి తీసుకురావాలన్నదే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎల్.బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, వీఆర్వో గరీబా, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటపాటి వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు, గోపాల్, కోటపాటి రాజా, అవులూరి మురలి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 12 మద్యం సీసాలు స్వాధీనం, వ్యక్తి అరెస్టు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్:మండలంలోని బొమ్మలాపురంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరెడ్డి సిబ్బందితో కలిసి దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. తదుపరి మద్యం షాపుల లైసెన్స్‌దారులతో సమావేశం నిర్వహించారు. ఎం.వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు సమయపాలన పాటించాలని లేని యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎం.వెంకటరెడ్డి, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాల గంగాధర్ తిలక్ జయంతి



మార్టూరు, మేజర్‌న్యూస్: లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా స్వాతంత్ర సమరయోధుడు పుట్టినరోజు జరుపుకోవడం మనకు ఎంతో గర్వ కారణం ఇది మన బాధ్యత అని రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు అన్నారు. కోలలపూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు అమర్నేని శ్రీనివాసరావు సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు 75 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, ఎరైజర్, బిస్కెట్లు చాక్లెట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు, రోటరీ సభ్యుడు తాటి నాగేశ్వరరావు, మోటుపల్లి అంకయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, తాటి నాగార్జున, కందిమల్ల ఏడు కొండలు, స్కూల్‌హెడ్‌మాస్టర్ ఐ.ఏకాంబరం, ఆర్.ఎలమందయ్య, టి.వాసుదేవరావు టీచర్ విజయలక్ష్మి, ఈ స్కూల్ చైర్మన్ గాలి ప్రభాకర్ రావు, పవన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చంద్రబాబు పాలన

## ఇంటింటికీ అభివృద్ధి సందేశంలో హాజీ గౌస్




పామూరు, మేజర్‌న్యూస్: జగన్ పాలనలో ఐదు సంవత్సరాలు ప్రజలు తీవ్రంగా నష్టపోయారు చంద్రబాబు నేతృత్వంలోనే మళ్లీ అభివృద్ధి మొదలైంది అని టిడిపి నాయకుడు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ హాజీగౌస్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బూత్ నెం.266 పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాజీ గౌస్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం గతం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని తెలిపారు. ముఖ్యంగా అన్నకంటీన్లు, పింఛన్లు, విద్యార్థుల వేతన భృతులు, నిరుద్యోగ భృతి, మహిళా సంక్షేమం, నిరంతర విద్యుత్ వంటి పథకాల వల్లే సామాన్య ప్రజానీకం ఉపశమనం పొందిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ఖాదర్‌బాషా, కెవైఎస్ఎస్ నెంబర్ బుడంగుంట్ల హరిత పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రాజ్యాంగ అవగాహన పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కొండపి, కందు కూరు మండలాల నుంచి హాజరైన విద్యార్థులు ఒంగోలు మీడియా కెమెరామన్ అసోసియేషన్ హాల్లో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక,ఓపిడిఆర్, ప్రజా సంఘాలు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం–కనీస అవగాహన వక్తృత్వ పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన ఈ పోటీలకు కొండపి మండలం ముప్పవరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు,కందుకూరు మండలం మాచవరం జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ ప్రజలలో భారత రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉంటే భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే దుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకా శాన్ని జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు విని యోగించుకోవాలని, ఈ పోటీలు ఈనెల 26వ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన పేర్కొ న్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, గద్దం మురహరరావు, విశ్రాంత ఉప కలెక్టర్ పల్లపాటి పేరయ్య వ్యవహరించారు. కార్యక్ర మంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, కేవిపిఎస్ జిల్లా సంయుక్త కార్యదర్శి మేడికొండ జార్జి, కొండపి మండలం ముప్పవరం ఆంగ్ల ఉపాధ్యాయులు రవీంద్ర, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## "పునాటి"ని సన్మానించిన డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీఅభయ సేవ ఫౌండేషన్ మరియు ఎస్పీబాలు కళాసేవ నేషనల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో చీమకుర్తి విశాల సహకార సంఘం నూతన అధ్యక్షుడు పునాటి వెంకట్రావును ఆయన స్వగృహంలో శాలువా, బొకేతో ఘనంగా సన్మా నించారు. బడుగు బలహీన వర్గాలకు సహకారం అందిస్తూ పునాటి వెంకట్రావు అందరివాడిగా పేరు పొందారని, ఆయనను సన్మానించు కోవడం నాకు ఆనందంగా ఉందని డాక్టర్ మద్దాళి మాధవరావు ఆనంద వ్యక్తం చేశారు. మరిన్ని ఉన్నత పదవులు పునాటి వెంకట్రావు అధిరోహించాలని, ఆయనకు ఎల్లప్పుడూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని డాక్టర్ మద్దాళి మాధవరావు ఆకాంక్షించారు.

## సుపరిపాలనలో సంక్షేమం, అభివృద్ధి

### టిడిపి నేత గోదాసు జయరాములు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన సంవత్సరకాలంలో ప్రజలకు అందించిన సంక్షేమపథకాలు అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు నిదర్శనమని మండల టిడిపి సీనియర్ నాయకులు గోదాసు జయరాములు, నన్నసాని మహాలక్ష్మయ్య, పలువురు నాయకులు అన్నారు. టిడిపి అధిష్ఠానం పిలుపుమేరకు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో మండలంలోని డిజిపేట గ్రామపంచాయతీలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో బొంతవారిపల్లె, దర్శిగుంట్ల, డిజిపేట గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు ప్రజలకు అందించి వివరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు అదేవిధంగా సంవత్సర పరిపాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపాలన అందించి ప్రజాప్రభుత్వంగా రాష్ట్రప్రజల అభినందనలు కూటమి ప్రభుత్వం అందుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాసు జయరాములు, నన్నసాని మహాలక్ష్మయ్య, పి.తిరపతయ్య, కువ్వరపు యాకోబు, అన్నేబోయిన తిరపతయ్య, ఐ.వి.కొండయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 25న రీసర్వేపై గ్రామసభ : తహశీల్దార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కొండబోయినపల్లె రెవెన్యూ పరిధిలో రీసర్వేపై డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డు(డిఎల్ఆర్) ఫైనల్ పబ్లికేషన్ గురించి ఈనెల 25వతేది శుక్రవారం మధ్యాహ్నం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కొండబోయినపల్లె రెవెన్యూ పరిధిలోని భూములు ఉన్న రైతులు పాల్గొని భూములకు సంబంధించి అభ్యంతరాలు ఉన్నయెడల తగిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని రీసర్వేపై విచారాలు గ్రామసభలో వివరిస్తామని రైతులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకోవాలని తహశీల్దార్ హుస్సేన్ ప్రకటనలో తెలిపారు.

## నేడు చీమకుర్తిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి నార్త్ సబ్ స్టేషన్ మరమత్తులు దృష్ట్యా చీమకుర్తి పట్టణము లోని జవహర్ హాస్పిటల్, బంగారమ్మ తోపు, దిన్నెపురం, నవాబ్ పేట, ఇసుకవాగు సెంటర్, గంగవరం రోడ్ చెంది యున్న గృహ, గృహేతర మరియు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఉదయము 9.00 నుండి మధ్యాహ్నం. 2.00 గంటల వరకు అంతరాయం కలుగుచున్నది కావున వినియోగదారులు సహకరించాలని చీమకుర్తి విద్యుత్ శాఖ ఇంజనీర్ టి.చంద్ర శేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

సూర్య
www.suryaa.com





## ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నాం: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మున్సిపాలిటీ 31 వార్డ్ నందు నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఐదేళ్లు రాష్ట్రం అంధకారంలో ఉందని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు పరుగులు పెడుతున్నాయన్నారు. గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, 31వ వార్డు కౌన్సిలర్ సత్యానందం, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, పిఎసిఎస్ చైర్మన్ కోటి మోహన్ కృష్ణ, అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చుండూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం, వేట పాలెం గ్రామానికి చెందిన కూరపాటి గోపి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ ఓ సి)చికిత్స కోసం బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో రూ.3,50,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని కూరపాటి గోపి కుటుంబ సభ్యులకు ఎల్ఓసి రూపంలో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం అందించారు.





## పి4 ద్వారా బంగారు కుటుంబాలకు సహాయం చేసే విధంగా చర్యలు : కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద బంగారు కుటుంబాలకు సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో పి.4 కార్యక్రమంపై అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద గుర్తించిన బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయం చేయాలో సానుకూలంగా సహాయం చేయడానికి అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఆయన చెప్పారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు జీవనోపాదులు కల్పించడానికి బ్యాంకు రుణాలు, గేదెలు, గొర్రెల పెంపకం తదితర కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన చెప్పారు. ఈనెల 25వ తేదీలోగా బంగారు కుటు ంబాల వివరాలు మరియు మార్గదర్శకుల వివరాలను తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి అనంతరాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సమృద్ధిగా వర్షాలు: ఎమ్మెల్యే అశోక్ రెడ్డి







గిద్దలూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం సుపరిపాలన చూసి వరుణ దేవుడు కూడా వర్షాలు కురిపిస్తున్నారని ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. గిద్దలూరు మండలం సంజీవరాయుని పేటలో జోరు వర్షంలో కూడా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నిర్వహించారు. బుధవారం గిద్దలూరు మండలంలోని దొడ్డంపల్లె, ఓబుళాపురం, సంజీవరాయుని పేట గ్రామాలలో పర్యటించిన అశోక్ రెడ్డి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వైసీపీ పార్టీపై వ్యంగాస్త్రాలు సంధించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వర్షాలు పడవని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. పూర్వం సుపరిపాలన అంటే సమృద్ధిగా వర్షాలు కురవడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్‌లు నిండిపోయాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతన్నలు కూడా ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం, అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు రూ.5 కే కడుపునిండా భోజనం పెట్టే కార్యక్రమం తల్లికి వందనం పథకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలోకి 15 వేలు నగదు జమ చేయడం జరిగిందని ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం మహిళల కోసం సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని అన్నదాత సుఖీభవ కింద ఈ నెలఖరికి ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.7వేలు అందిస్తామని మూడు విడతలో మొత్తం రూ 20 వేలు అందిస్తున్నామని నిరుద్యగులకు నిరుద్యగ భృతి ఇవ్వబోతున్నరని ఎమ్మెల్యే అశోక్ తెలిపారు. కూటమి పాలన తో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని అన్నారు.

## రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తా : ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు భరోసా ఇచ్చారు. కర్లపాలెం మండలంలో కట్టవాద పరిధిలో రైతుల ఆందోళన పై ఎమ్మెల్యే స్పందించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికను తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం దీనికి సంబంధించి కొందరు దళిత నాయకులు ఎమ్మెల్యే ను కలిసి స్వయంగా ఈ విషయమై విన్నవించారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయితి కట్టావాద, నర్రావారిపాలెం, మర్రికట్టవ గ్రామాలల్లోని రైతులకు సుమారు 500 ఎకరాల సాగుభూమి కలిగియున్నారు. అక్కడి లిఫ్ట్ ద్వారా పంపింగ్ చేసుకొని పంట పొలాలు సాగు చేసుకుంటున్నారు. దశాబ్ద కాలం క్రితం రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇటీవల ఆ ట్రాన్సర్ ను అధికారులు తొలగించిన విషయమై రైతుల్లో ఆందోళన వ్యక్తం అయింది. మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఇక్కడి పరిస్థితి మీద ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.రైతుల పరిస్థితి పై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సానుకూలంగా స్పందించారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. పంట పొలాలకు నష్టం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులతో మాట్లాడారు. రైతులకు నష్టం జరిగే ఏ ఒక్క చర్యను కూడా సమర్థించబోమని వెల్లడించారు. నరేంద్ర వర్మ ఇచ్చిన భరోసాతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునే విధంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందించిన తీరు పట్ల ఆయా రైతులు హర్షం వ్యక్తం చేశారు.





## త్రిపురాంతకేశ్వర స్వామికి పట్టాభిషేకం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం క్షేత్రంలో శ్రీశైలానికి తూర్పు ద్వారంగా రాతి శ్రీ చక్రంపై నిర్మింపబడినఏకైక శైవ క్షేత్రంలో స్వయంభుగా వెలసినశ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారికి ఆషాడ మాసంలో మాస శివరాత్రి సందర్భంగా పట్టాభిషేకం చేయుటకు దేవస్థానం పాలకమండలివారు సంయుక్తంగా మండలంలోని భక్తులు స్వయంభుగా వెలసిన స్వామివారికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి ఘటాభిషేకం నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా రెండు మంచినీటి ట్యాంకర్లను నీటితో తెప్పించి మట్టి కడవలను తెప్పించి పసుపు కుంకుమలతో పూజించిన మట్టి కడవను నీరుతో నింపి ఎరిక్షన్ బాబు భుజాలపై పెట్టి ఆలయం చుట్టూ భక్తిశ్రద్ధలతో మేళ తాళాలతో ప్రదక్షిణలు చేయించి వీరి వెంట మండల నాయకులు వలరాజు శ్రీనివాస్ రెడ్డి, చలమయ్య, నాసర రెడ్డి, ఏడుకొండలు, దేవస్థానం చైర్మన్ వెంకట సుబ్బారావు, కార్య నిర్వహణ అధికారి అనిల్ కుమార్ దేవస్థానం ప్రధాన అర్చకులు నారాయణ శర్మ పాలంక ప్రసాద్ శర్మలు ఈ కార్యక్రమంలో స్వామివారికి చేసే ఘటాభిషేకం కార్యక్రమంలో అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు ప్రతి ఒక్కరూ కడవలతో నీరు తీసుకుని హరహర శివ శివ ఓం నమశ్శివాయ అంటూ హరినామస్మరణతో దేవస్థానం పోటెత్తిపోయే విధంగా బుధవారం పటాభిషేకం వైభవో పేతంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు ప్రత్యేకంగా పాల్గొనడం చెప్పుకో తగిన విశేషం.



## బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

సూర్య ప్రతినిధి బాపట్ల: బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ జి గంగాధర్ గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్ఓ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీటిని వినియోగిస్తున్నారని యువత మత్తు పదార్థాలకు బానిస కావడం వలన వారు వ్యక్తిగతంగా నష్టపోవడంతో పాటు సమాజంలోనూ తీవ్రమైన దుష్పరిణామాలు, ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలోను పోలీసులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై సమస్యాత్మక ప్రాంతాల్లోనూ, పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ,ఉన్నత విద్యా సంస్థల్లోనూ విద్యార్థులు ఆకర్షణలకు గురై



మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా పర్యవేక్షణ కోసం పోలీస్ శాఖ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఈగల్ క్లబ్ లను ఏర్పా టు చేయాలన్నారు. గ్రామాల్లోనూ, పంచాయతీ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతోను ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పోర్టు అధికారి బివిఎం మూర్తి, ప్రొబిషన్, ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, వికలాంగుల సంక్షేమ అధికారి సువార్త, బాపట్ల మున్సిపల్ కమి షనర్ రఘునాథరెడ్డి, షాడో స్వచ్ఛంద సంస్థ ఎన్జీవో రాజా సాల్మన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మీ వంతు సహకారం అందించండి



## 'పి4'లో బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం పీ–4 పథకంలో మార్గదర్శకులుగా నిలిచి మీ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలు, పరిశ్రమలు, గ్రానైట్ సంఘాల ప్రతినిధులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ఎరువులు, రసాయనాలు, డైరీ ఫారాల యజమానులతో బుధవారం ప్రకాశం భవనంలో వేరువేరుగా ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పీ–4 పథకం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ ప్రతినిధులకు జడ్పీ సీఈవో చిరంజీవి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం సమాజంలో అభివృద్ధిపరంగా పైస్థాయిలో ఉన్న 10శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికం తో బాధపడుతున్న 20 శాతం కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు మన జిల్లాలో 74వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని 'బంగారు కుటుంబాలు'గా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశాలలో జడ్పీ సీ.ఈ.వో. చిరంజీవి, డీ.ఈ.వో కిరణ్ కుమార్, సీ.పీ.వో. స్వరూప రాణి, గనుల శాఖ డీ.డీ రాజశేఖర్, జిల్లా పరిశ్రమల సంస్థ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, డీ.ఎం.హెచ్.వో. వెంకటేశ్వర్లు, డీ.సీ.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఎన్.టీ.ఆర్. వైద్యసేవ జిల్లా సమన్వయకర్త హేమంత్, ఔషధ నియంత్రణ శాఖ ఏ.డీ. జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఏ.పీ.ఎం.ఐ.పీ. పీ.డీ. శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**క్షయ బాధితులకు సహాయం...**

క్షయ బాధితులకు మంచి పోషకాహారం కోసం 12 మంది గ్రానైట్ పరిశ్రమల యజమానులు రూ.2,60,000లను విరాళముగా ఇచ్చారు. కలెక్టర్ చేతుల మీదగా జిల్లా క్షయ నివారణ అధికారి శ్రీవాణికి అందించారు. విరాళము ఇచ్చిన వారికి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించారు.



# హైస్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విద్యార్థుల సౌకర్యార్థం కోసం ఒంగోలు ఆర్టీసీ డిపో ఆర్ఎంతో మాట్లాడి ఆర్టీసీబస్సును ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, అనంతవరం గ్రామ ఉపసర్పంచ్ కసుకుర్తి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టంగుటూరు, వెలగపూడి, తాళ్లపాలెం, అనంతవరం గ్రామాలకు చెందిన హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ గ్రామాల నుండి వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు ఆలకూరపాడు వెళ్లాలంటే తగిన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని విద్యార్థుల తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థుల సమస్యలను వివరించడంతో వెంటనే స్పందించిన మంత్రి డాక్టర్ స్వామి ఒంగోలు ఆర్టీసీ డిపో ఆర్ఎంతో మాట్లాడి ఆర్టీసీ బస్సును బుధవారం నుండి ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చదువుకునే విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్సును ఏర్పాటు చేసిన మంత్రి డాక్టర్ స్వామికి భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆయా గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



# దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణం లోని జడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో ఉన్న భవిత సెంటర్లో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, అందులకు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఎంత లోటు బడ్జెట్‌లో ఉన్న సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని కానీ వైసీపీ నాయకులు తమపై బురద జల్లే కార్యక్రమం చేపట్టారని 6సూపర్ సిక్స్ హామీలలో ఇప్పటికే నాలుగు హామీలను అమలుచేశామని త్వరలోనే మిగతావి పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వంను ఆదరించాలని ప్రజలను కోరారు.

# ఉత్సాహంగా సుపరిపాలనలో తొలి అడుగు

## ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో హిమగిరి కాలనీ, గంగా కాలనిలో బుధవారం రాత్రి సూపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్ని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి ఎమ్మెల్యే విజయ్ కుమార్ అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్,పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చల్లమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,సెక్రటరీ అవనిగడ్డ శేషయ్య,యూనిట్ షైక్ జానీ, యడ్లపల్లి రామబ్రహ్మం, సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి సుబ్బారావు, ఈర్ల నారాయణ, గొల్లపూడి హరి, యు.సుబ్బారావు, రావిపాటి రాంబాబు, కట్ట రమణయ్య,,తెలుగు యువత గుడిపూడి అనిల్, పొట్లూరి వెంకట్రావు, సత్యం సుబ్బారావు, పొమ్మరిగిరి వెంకట్రావు, నర్రా నాగరాజు, బుజ్జి, మోమిన్, రఫీ ,మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను కలసిన సొసైటీ డైరెక్టర్ నారాయణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల సొసైటీ డైరెక్టరుగా నియమితులైన మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన మండల జనసేన నాయకులు తోట నారాయణ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసి సొసైటీ డైరెక్టరుగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అదేవిధంగా తన నియామకానికి సహకరించిన మండల తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తోట నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ సొసైటీని ఆదర్శంగా అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం కనిగిరి పట్టణం, పిసిపల్లె మండలాల్లో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట సొసైటీ డైరెక్టర్ తోటనారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వారిలో డైరెక్టర్ తోట నారాయణ వెంట కూటమి నాయకులు గాజుల రవి, వార్డుమెంబర్ రుసుంషాను, సంగిశెట్టి సుబ్బారావు, తోట మహేష్, తదితరులు ఉన్నారు.

# ఏపీఐఐసీ కార్పొరేషన్ ఫైనాన్స్ మేనేజర్‌గా కుందుర్రు వాసి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన వల్లెపు పూర్ణచంద్రరావు ను ఏపీఐఐసీ కార్పొరేషన్ ఫైనాన్స్ మేనేజర్‌గా డిప్యూ టేషన్ పై నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ప్రస్తుతం పూర్ణచంద్రరావు బాపట్ల ప్రాంతీయ రవాణా కార్యాలయంలో డిపిటిఓగా పనిచేస్తున్నారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డిపిటిఓ జిల్లా అధికారిని సామ్రాజ్యం సిబ్బంది ఘనంగా సన్మానిం చారు. తమ గ్రామానికి చెందిన. వల్లెపు పూర్ణచంద రావు ఏపీఐఐసి కార్పొరేషన్‌లో పదవి పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజారోగ్యానికి చంద్రబాబు పెద్దపీట

## రూ.69.13 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యంగా ఉండటమే చంద్రబాబు లక్ష్యమని అందులో భాగంగా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేసేందుకు పలు పథ కాలను ప్రవేశ పెట్టడం జరిగిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని అన్నారు. గంజాయి డ్రగ్స్ కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో జగన్ రెడ్డి వ్యాపారం చేశారన్నారు. నియోజకవర్గంలో 93 మంది పేద కుటుంబాలకు రూ.69.13 లక్షల విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. ప్రతి అనారోగ్య బాధితుడికి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# పేస్‌లో ఘనంగా మదిశెట్టి శ్రీధర్ జన్మదిన వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరగటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ ఒంగోలు, రెడ్ క్రాస్ సొసైటీ పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, అండ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ రూప అక్కేషు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో ముచ్చటించిన డాక్టర్ లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి పేద బిడ్డ చదువు కొని ఉన్నతస్థాయికి చేరుకోవాలనే నారా లోకేష్ కల నెరవేర్చా లని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. బొద్దికూరపాడులో బుధవారం సూపరి పాలన తొలిఅడుగు కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి పాల్గొ న్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ను ప్రజలకు తెలియ చేస్తూ సమస్యలు గురుంచి అడిగి తెలుసుకున్నారు. బిసి కాలనీలో పర్యటిస్తు విద్యార్థులతో ముచ్చటించారు. డాక్టర్ లక్ష్మి విద్యార్థుల పక్కన కూర్చొని ముచ్చటించారు. ఎన్నో తరగతి చదువుచున్నది, ఉపాధ్యాయులు బోదించే పాటలు అర్ధమవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం పథకం డబ్బులు పడ్డాయా లేదని అడగగా పడ్డాయాని విద్యార్థులు తెలియ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉందని అరా తీశారు. ఆ సమయంలో చిన్న పిల్లోడు సైకిల్‌కు జండాలు కట్టుకొని అక్కడికి వచ్చాడు. పిల్లడోకి పార్టీలు ఎందుకురా బడికి వెళ్లి చదువు కోవాలని సూచించారు. పేద బిడ్డలు చదువు కోసం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని లోకేష్ అంకుల్ కల నెరవేర్చాలని విద్యార్థులను డాక్టర్ లక్ష్మి కోరారు.

## బిజెపి జిల్లాకార్యవర్గ సభ్యుడిగా ఇండ్ల వెంకటసత్యం



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: సోమవారం ప్రకటిం చిన భారతీయ జనతాపార్టీ జిల్లాకమిటీలో జిల్లా కార్యవర్గ సభ్యుడుగా మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యంను నియమిస్తూ జిల్లా బిజెపి అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు ప్రకటించారు. సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ఇండ్లవెంకటసత్యం మండల బిజెపి అధ్యక్షుడుగా పనిచేస్తూ బిజెపిని అభివృద్ధి చేయడమే కాకుండా గత సంవత్సరం ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి విశేషకృషి చేసినట్లు అందుకు గుర్తింపుగా జిల్లాకార్యవర్గ సభ్యుడుగా నియమించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటసత్యం మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా కార్యవర్గ సభ్యుడు నియామకానికి సహకరించిన అధిష్టా నం పెద్దలకు జిల్లా నాయకులకు అదేవిధంగా నియో జకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్యకు అభిమా నులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

# సైబర్ కేటుగాళ్లు అరెస్ట్

**ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తూ అమాయక ప్రజలకు టోకరా**

**పలు ఏటిఎం కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు స్వాధీనం**

**మీడియాతో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెల్లడి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు నిర్వహిస్తూ అమాయక ప్రజల బ్యాంక్ అకౌంట్‌లు ఇతర దేశాలకు పంపుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. షేక్ నాయబ్ రసూల్ (32) పేర్నమిట్ట గ్రామం, అరుసుమళ్ళ ప్రణీత్ కుమార్ (32), సయ్యద్ షహిజాద్ (25) సింగన బోయిన చైతన్య (25) నెల్లూరు, షేక్ ఖాదరున్నిస్సా (50) సంతనూతలపాడు మండలము, షేక్ అయేషా (30) పేర్నమిట్ట వద్ద, సంతనూతలపాడు మండలాను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి పలు ఏటీఎం కార్డులు, బ్యాంకు పాసు బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నేరం విధానాన్ని పరిశీలిస్తే ఈ కేసులో ఉదయగిరికి చెందిన షేక్ యాసిన్ అనే వ్యక్తి విదేశాల్లో ఉంటూ ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్నటువంటి వైట్, జిమ్మీ, మౌనిక కలసి పైన తెల్పిన ముద్దాయిలు మరి కొంతమందితో టెలిగ్రామ్‌లో పరిచయాలు ఏర్పడగా ఇండియాలో కూడా ఈ ఆన్లైన్ బ్యాటింగ్ యాప్‌లలో ఎక్కువ మంది గేమ్స్ ఆడుతున్నారు. దీనికి సంబంధించి మనీ ట్రాన్స్ఫర్ గురించి అనేక బ్యాంకు ఖాతాలు అవసరం ఉండటం వలన షేక్ యాసిన్, జిమ్మీ, వైట్, మౌనిక, కొంత మందితో టెలిగ్రామ్ యాప్ ద్వారా నెల్లూరుకు చెందినటువంటి శ్యామ్ హైదరాబాదులో ఉన్నటువంటి ప్రణీత్ మరి కొంతమందిని ఆ టెలిగ్రామ్ యాప్‌లో యాడ్ చేసుకొని, ఎవరైనా సేవింగ్ అకౌంట్ తమకు ఇస్తే దానికి గాను సేవింగ్ అకౌంట్‌కి 25,000 రూపాయలు, అదే కరెంట్ అకౌంట్ కనుక ఓపెన్ చేసి వాటి తాలూకా సిమ్ కార్డ్ డెబిట్ కార్డు, బ్యాంకు బుక్కు వాళ్లకు ఇస్తే 45,000 రూపాయలు ఇస్తామని, టెలిగ్రామ్ గ్రూపులో అతను చెప్పగా, దానికి ఆకర్షితులై ప్రణీత్ తన ఫ్రెండ్ అయినటువంటి ఒంగోలుకు చెందిన నాయబ్ రసూల్‌తో ఈ విషయాన్ని చెప్పగా నాయబ్ రసూల్ తన తల్లి మస్తానమ్మ, పీర్లమన్యంలో ఆయాగా పనిచేస్తున్న ఆయేషాతో పీర్లమాన్యంలోని కొంతమందితో కర్ణాటక బ్యాంక్, టెలిగ్రాం ఫెడరల్ బ్యాంక్‌ల్లో సేవింగ్, కరెంట్ అకౌంట్‌లు ఓపెన్ చేయించి ఒక్కొక్క సేవింగ్ అకౌంట్‌కు 6000 రూపాయలు, అదే కరెంట్ అకౌంట్‌కి 10,000 రూపాయలు చొప్పున వారికి ఇచ్చి వారి వద్ద ఉన్నటువంటి సేవింగ్ ఖాతా, కరెంటు ఖాతా సిమ్ కార్డ్, ఏటీఎం కార్డ్ బ్యాంకుబుక్‌లను వారు తీసుకున్నారు. ఈకేసులో అజయ్, విజయ్‌శ్యామ్, రబ్బు, విజయ్, జిమ్మీ, వైట్, మౌనికా, షేక్ యాసిన్‌లను త్వరలో పట్టుకొంటామన్నారు. ఈ కేసును ఎంతోప్రతిష్టత్మకంగా తీసుకొని చేధించిన ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు,ఒంగోలు తాలుకా సిఐ విజయ కృష్ణ, సిఐ వి. సూర్యనారాయణ, దర్యాప్తు అధికారి బి.ఫణి భూషణ్, ఐటి కోఆర్ ఆర్ఎస్ఐ భరత్‌లను అభినందించారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



చీమకుర్తి, మేజరన్యూస్:చీఫ్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ మరియు కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి, ప్రకాశం జిల్లా వారి ఆదేశములు ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వారి ద్వార రేషనల్జేషన్ అఫ్ పోలింగ్ స్టేషన్ పై రాజకీయ ప్రతి నిధులతో సమావేశము ను ఏర్పడు చేయమని ఆదేశాలను జారీ చేశారు. వారి ఆదేశాల ప్రకారం 107-సంతనూతలపాడు (యస్.సి), అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చీమకుర్తి మండ లము, సంతనూతలపాడు మండలము, మద్దిపాడు మండలము మరియు నాగులుప్పలపాడు మండలము లోని రాజకీయ పార్టీ ప్రతి నిధులతో బుధవారం చీమకుర్తి తహసీల్దారు కార్యాలయంలో సమావేశము జరిగింది. ఈ సమావేశంలో ఇఆర్వో అధ్యక్షతన అసెంబ్లీ నియోజక వర్గం లోని పోలింగ్ స్టేషన్‌లో 1200 పై బడిన పోలింగ్ స్టేషన్ లను పరిశీలించి చీమకుర్తి మండలము నందు 4 కొత్త పోలింగ్ స్టేషన్‌లు, సంతనూ తలపాడు మండ లము నందు 5పోలింగ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేశారు. చీమకుర్తి మండల ము, సంతనూతలపాడు మండలంలోని కొన్ని పోలింగ్ స్టేషన్‌లోని సెక్షన్ లను వేరొక పోలింగ్‌స్టేషన్‌కు మార్పు చేయగలమని తెలిపారు. ఈ సమావేశంలో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి 107-సంత నూతలపాడు (యస్.సి), అసెంబ్లీ నియోజక వర్గం ఎస్. వర కుమార్, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి చీమకుర్తి తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & మున్సిపల్ కమీషనర్, విన్సెంట్, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి &తహసీల్దారు, సంతనూతలపాడు యస్.యల్. నారా యణ రెడ్డి, అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, మద్దిపాడు ఉప తహసీల్దారు అర్జున్, అసి స్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి & తహసీల్దారు, నాగులుప్పలపాడు మండల రెవిన్యు ఇన్స్పెక్టర్ బి.రమేష్, చీమకుర్తి ఎన్నికల ఉప తహసీల్దారు పి.అరుణ, రాజకీయ పార్ధి ప్రతి నిధులు, 1200 మంది ఓటర్లు గల పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ అధికారులు, నాలుగు మండలముల ఎన్నికలకంప్యుటర్ ఆపరేటరులు సమావేశంలో పాల్గొన్నారు.

## బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూలులో 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్'పై అవగాహన



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు నందు ఉన్న బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో బుధవారం బాలికలకు అవగాహన కల్పించుటకు "గుడ్ టచ్,బ్యాడ్ టచ్" మధ్య తారతమ్యములను తెలియజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కందుకూరు టౌన్ ఎస్.ఐ శివ నాగరాజు మాట్లాడుతూ.. నైతిక విలువలు దిగజారిన ప్రస్తుత రోజుల్లో మైనర్ బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల మీద అవగాహన కలిగి ఉంటే వేదింపులకు గురికాకుండా జాగ్రత్త వహించవచ్చని బాలికలకు తెలియజేశారు.అలాగే బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. బాలికలకు అసౌకర్యంగా ఏంజరిగినా వెంటనే తల్లిదండ్రు లకు, మేనేజ్మెంట్ వారికి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఉమెన్‌హెడ్ కానిస్టేబుల్ డి.శశికళ జ్యోతి,బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పిఎం సూర్య ఘర్ పథకం'పై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విద్యుత్ శాఖాధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశమై జిల్లాలో పీ.ఎం సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటివరకు 83,013 దరఖాస్తులు రాగా, అందులో 1890 దరఖాస్తులు గ్రౌండింగ్ చేయగా, 1754 సోలార్ ఇన్సులేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. రోజువారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని జిల్లాలో పీఎం సూర్య ఘర్ అమలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నియోజక వర్గానికి 10 వేల లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని, అందుకనుగుణంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాలికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఎల్డిఎం రమేష్, సోలార్ విద్యుత్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువు, పురుగు మందులు పంపిణీ

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కుంచెపల్లి గ్రామంలో రైతులకు సామూహిక ప్రదర్శన క్షేత్రాలు పథకం క్రింద 100 ఎకరాలలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన ఎల్ ఆర్ జి-52 కంది విత్తనాలు, 13.0.45 నీటిలో కరుగు ఎరువు మరియు ఏమామెట్టిన్ బెంజ్యోట్ పురుగు మందులను బుధవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అనిల్ రైతులకు అందించారు. కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ,డాక్టర్. టి. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎల్ ఆర్ జి 52 కంది 160 నుండి 170 రోజుల్లో పంట దిగుబడి వస్తుంది అన్నారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి , గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నల్లబర్లీ పొగాకు పంట సాగు నిషేధం: కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది బ్లాక్ బర్లీ పంట సాగును పూర్తిగా నిషేధించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే రైతులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మురళి అధ్యక్షతన, మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రైవేట్ బయ్యర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది కంపెనీల హామీలతో రైతులు అధికంగా బ్లాక్ బర్లీ సాగు చేశారని తెలిపారు. అయితే కొనుగోలు సమయంలో కొన్ని కంపెనీలు వెనకడుగు వేసిన నేపథ్యంలో, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గతంలో



డిమాండ్‌కు మించి సాగు జరగడం వల్ల మార్కెట్‌లో ధరలు గణనీయంగా పడిపోయాయని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో బ్లాక్ బర్లీ పంట సాగు చేయకూడదని, ఇది పూర్తిగా నిషేధితమని పునరుద్ఘాటించారు. నర్సరీలలోనూ బ్లాక్ బర్లీ నారు సాగు చేయటం నిషేధమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరు సాగు చేస్తే, వ్యవసాయ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడంతో పాటు నేరుగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే పండించిన బ్లాక్ బర్లీ పొగాకును రైతులు ప్రైవేట్ కంపెనీలకు విక్రయించవచ్చని కలెక్టర్ తెలిపారు. అయితే వర్షాల ప్రభావం నుంచి రైతులు పండించిన పొగాకు పంటను రక్షించుకోవాలని, తేమ శాతం 20% మించిన బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి అపోహలకు లోను కాకుండా ప్రభుత్వంపై నమ్మకంతో ఉండాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. పొగాకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు.



## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తంగిరాల అశోక్‌రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్, ప్రకాశం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్ ప్రకటించిన ప్రకాశం జిల్లా బిజెపి పార్టీ జిల్లా కమిటీలో దోర్నాలకి చెందిన తంగిరాల అశోక్ రెడ్డిని జిల్లాలో కీలక బాధ్యత అయినటువంటి బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ కమిటీని ప్రకటించారు. తంగిరాల అశోక్ రెడ్డి గతంలో భారతీయ జనతా పార్టీ యువజన విభాగంలో రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించినందుకు తన శ్రమను పార్టీకి అంకితభావంతో చేసినటువంటి సేవను గుర్తించి అతి చిన్న వయసులోనే భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చి జిల్లా కోర్ కమిటీలో సభ్యుడిగా అయినందుకు భారతీయ జనతా పార్టీలో అంకితభావంతో పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తే ఎవరైనా ఉన్నత స్థానానికి భారతీయ జనతా పార్టీ తీసుకు వెళుతుంది అనడానికి ఇదే నిదర్శనం అని తంగిరాల అశోక్ రెడ్డి అన్నారు.



## 27న మెగా జాబ్‌మేళా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల, మద్దిపాడు యందు 10కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో ఈనెల 27వ తేది జరగబోవు జాబ్ మేళా గోడ పత్రికలను ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఆవిష్కరించినట్లు చేసినట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే.రవితేజ యాదవ్ తెలియజేశారు. సంతనూతలపాడు నియోజక వర్గం, ప్రకాశం జిల్లాలో 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల పదవ తరగతి నుంచి పీ.జీ వరకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని తెలియజేశారు. ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.10వేలు నుండి రూ.25వేల వరకు ఇవ్వబడుతుందని తెలియజేశారు. పూర్తి వివరాలకు ఎస్‌కె బాషా 9963005209 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## మాదిగ చర్మ డప్పు కళాకారుల కార్యవర్గం ఎన్నిక



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మాదిగ చర్మ డప్పు కళాకారుల పోరాట సమితి ఇన్చార్జిగా రాచర్ల మండలం సంగపేట గ్రామంకు చెందిన కత్తి అలియాస్ గూడూరీ అనోజీ రావు, జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రం దానియేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంసిడికెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డిపోగు గురవయ్య, రాష్ట్ర అధ్యక్షులు సంద్ర పాటి కాలేబు మాదిగ లు గిద్దలూరు పర్యటనలో భాగంగా పట్టణంలోని ఒక ప్రైవేటు కార్యాలయంలో రాష్ట్ర ఎంసీడీకేపీఎస్ రాష్ట్ర సలహాదారుడు కోల ప్రసన్న ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈ సమావేశంలో మాదిగ చర్మ డప్పు కళాకారుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డిపోగు గురువయ్య మాట్లాడుతూ హక్కుల కోసం బిక్షం ఎత్తకండి... పోరాడే సాధించుకోండి అని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సూక్తిని గుర్తు చేస్తూ డప్పు చర్మకారుల సమస్యలపై ఆయన మాట్లాడారు. గిద్దలూరు నియోజక వర్గం అధ్యక్షులుగా పండీటి రజనీ బాబు, గిద్దలూరు మండల అధ్యక్షునిగా గొట్టం నాగయ్య, రాచర్ల మండలం అధ్యక్షు లుగా చిట్టెం భాస్కర్, అర్ధవీడు మండలం అధ్యక్షులుగా దున్న యోబు, గిద్దలూరు నియో జకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తప్పెట ఇమ్మానీయేలు, సభ్యులుగా పూసలపాటి విజయ్ కుమార్, కొమ్మనూరు ఎస్సయ్య, కొమ్మునూరి పుల్లయ్యలను ఎన్నుకోవ డం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం డివిజనల్ అధ్య క్షులు గోన కాశయ్య పాల్గొన్నారు.



## బట్టు విద్యాసంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: బట్టు విద్యా సంస్థల చైర్మన్ బట్టు రమణ రెడ్డి జన్మదిన వేడుకలు కళాశాల నందు కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం కళాశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చంద్ర శేఖర్ అజాద్, బాల గంగాధర్ తిలక్‌ల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వతంత్రం కోసం పోరాడిన యోధుడు, వురి కొయ్యను ముద్దాడి వీర మరణం పొందిన యోధుడు,ఆ మహనీయుని, స్వాతంత్ర్యం నా జన్మ హక్కు అని నినదించిన యోధుడు బాల గంగాధర్ తిలక్ అని దేశ సమైక్యతకు కృషి చేసిన అపర దేశ భక్తుడు అని ఆ మహనీయుల ఆశయాలకు అను గుణంగా యువత నడుచుకొనవలెను అని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు చంద్ర మోహన్, మాజీ ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బాదుల్లా, మాజీ జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, మాజీ పట్టణ ఓబిసి మోర్చ అధ్యక్షులు కొప్పుల నర్సింహులు, పట్టణ ట్రెజర్ నూకల శ్రీనివాసులు, రమణ రెడ్డి, వేమూరి శ్రీనివాసులు, మిరియాల హరి, శివపురం హరి, ఎల్లయ్య పాల్గొన్నారు.





## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటి పల్లి, రాళ్లపల్లి, గన్నవరం సచివాలయాలను ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతిరోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని, ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలనుసత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, బోర్ మెకానిక్ మునిరాజు, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది, మహిళా పోలీస్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## అధునాతన కెమెరాల పనితీరుపై ఫోటోగ్రాఫర్లకు వర్క్‌షాప్

రేపల్లె, మేజర్‌న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ కెమెరాలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని నికాన్ కంపెనీ ప్రతినిధి మాస్టర్ కె.వి శ్రావణ్ కుమార్ సూచించారు.ఫోటోగ్రాఫర్లకు నికాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ కె.వి.మాట్లాడుతూ ఇండియాలో అధునాతనమైన డిజిటల్ కెమెరా ద్వారా ఫోటోగ్రాఫర్లకు మంచి ఆదాయం సమకూర్తుందన్నారు.అధునాతన డిజిటల్ కెమెరాలలో స్లో మోషన్, కలర్స్, రివిల్వేషన్, తదితర అంశాలపై మాస్టర్ కె.వి శ్రావణ కుమార్ తెలియపరిచారు. అనంతరం కెమెరాల సేల్స్ స్టాల్ లో డిజిటల్ కెమెరాలను కొనుగోలు నిమిత్తం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో నికాన్ ఏ ఎస్ ఎం రంజిత్ కుమార్, రేపల్లె ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పందర బోయిన శ్రీనివాసరావు( గోపి), వడ్డే రామచంద్ర ప్రభు, తోట శ్రీహరి, బత్తుల మలి, కర్ర రాజేష్, వాసు, మురళి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు కార్పొరేటర్లు సిద్ధంగా ఉండాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: విశాఖ పట్నం కార్పొరేషన్‌లో జరగబోయే స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు వైఎస్సార్ సీపి కార్పొరేటర్లు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నేత, రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యానారాయణ, పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజులు తెలిపారు. బుధవారం వైసీపి జిల్లా పార్టీ కార్యాలయంలో 32 మంది వైకాపా కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సిపి నుండి ఇతర పార్టీలలోకి వెళ్లిన కార్పొరేటర్లకు విప్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. వారి ఎన్నిక చెల్లదంటూ కోర్టులో కూడా వేయడం జరిగిందని తీర్పు మనకు అనుకూలంగా వచ్చే అవకాశం ఉందన్నారు .స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు నామినేషన్ చివరి తేదీ 29 అని చెప్పారు. టీడీపి, జనసేనా ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని మనమే గెలుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాద్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ వరుద కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్, వెంకట్రామయ్య, టి.విజయకుమార్, వైకాపా కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



చీరాల, రూరల్‌న్యూస్: గుర్తుతెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందిన చిన్నగంజాం ఉప్పుగుండూరు రైల్వేటేషన్ సమీపంలో చోటుచేసుకుంది. మృతుడికి సుమారు 30 ఏళ్లు ఉంటాయని, ఎత్తు 5.5, నలుపు ఛాయ, నలుపు తల వెంట్రుకలు, నలుపు రంగు గడ్డం, కుడి రిబ్స్‌పై ఒక నల్లని పుట్టు మచ్చ, ఎడమ భుజంపై ఒక నల్లని పుట్టు మచ్చ కలదన్నారు. తెలుపు నలుపు రంగులు గడులు గల నిండు చేతుల చొక్కా, రంగు వెలసిన బ్లూ జీన్స్ ప్యాంట్,బ్లూ, తెలుపు గడులు గల టవల్, ఎడమచేయి ఉంగరం వ్రేలికి తాబేలు బొమ్మ గల బంగారు రంగు ఉంగరం కలదన్నారు. ఇతని వద్ద ఎటువంటి ఇతర ఆధారాలు లభించలేదన్నారు. ఇతని చిరునామా తెలిసిన యెడల చీరాల జిఆర్పీ ఎస్సై మొబైల్ నెంబర్ 9440627646కు సమాచారం అందించాలన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల








## త్రివర్ణ పతాకానికి 'సెల్యూట్'

**మొదటి పేజీ తరువాయి** త్రివర్ణ పతాకాన్ని చూస్తేనే మనలో సహజంగానే దేశభక్తి, గర్వం ఉరకలేస్తాయని చెప్పారు. మన గ్రామం, మన మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం, తల్లిదండ్రుల మాదిరిగానే త్రివర్ణ పతాకం మనకు మంచి స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ లేకుం డా ద్విచక్రవాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయాలై చనిపోతున్నారని, ఫలితంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వరరావు, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, తాలూకా సిఐ విజయకృష్ణ, వన్ టౌన్ సిఐ నాగరాజు, టూటౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలి

**మొదటి పేజీ తరువాయి** ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుందని ఆరా తీశారు. చెత్త సేకరణకు శానిటేషన్ సిబ్బంది వస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాత మార్కెట్ సెంటర్‌లో పారిశుధ్య నిర్వహణపై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ నగరంలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. దోమల నివారణ చర్యలు కచ్చితంగా జరగాలని అందుకనుగుణంగా డివిజన్ల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. వర్షా కాలం సీజన్ ప్రారంభమైనందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రజలు గురికాకుండా ముందుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం దిబ్బలరోడ్డు ప్రాంతాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యం మీతోనే.. మీలో ఒకరిగా ఉంటా..

### అర్హులందరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందజేస్తాం - 'తల్లికి వందనం' అందకపోవడంపై ఫోన్‌లో ఆరా

### 'సుపరిపాలనలో తొలి అడుగు'లో దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: నిత్యం మీతోనే ఉంటూ.. మీలో ఒకరిగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తాళ్లూరు మండలం బొద్దికూరపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగుదేశం'లో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌తో కలసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలియజేస్తే పరిష్కరిస్తానని చెప్పారు. బీసీ కాలనీలో తల్లికి వందనం నగదు అందలేదని తెలపడంతో ఎంపిడివో, మండల విద్యాశాఖాధికారులతో ఫోన్లో మాట్లాడి సరిచేయాలని కోరారు. పుష్కలంగా వర్షాల రాకతో డ్యాములన్నీ



నిండాయని సాగర్ నుంచి కూడా నీరు విడుదలవుతుందని, వచ్చే ఖరీఫ్ సీజన్‌లో పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. తాళ్లూరు మండలంలో త్వరలో రూ.20 కోట్లతో చేపట్టిన సబ్‌స్టేషన్ ప్రారంభమవుతుందని తద్వారాలో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం బొద్దికూరపాడులోని రైతులకు ఎల్.ఆర్.జె.ఐ 2 – 52 రకం కంది విత్తనాల మినీ కిట్లను కౌలు చేసుకునే 110



మందికి రైతులకు పంట సాగు హక్కు పత్రాలు ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, తాళ్లూరు ఎంపిపి తణికొండ శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పోలంరెడ్డి రమణారెడ్డి, పోలంరెడ్డి సుబ్బారెడ్డి, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలయాల పునర్నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు రూ.1.99 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో చిన్నగంజాం సీతారామస్వామి ఆలయం, ఇంకొల్లు మండలం గంగవరం భీమేశ్వరాలయం పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఎండోమెంట్ కమిషనర్ కామన్ గుడ్ ఫండ్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో చిన్నగంజాం మండల నాయకులు ఎమ్మెల్యే ఏలూరిని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నగంజాం శ్రీ సీతారామస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు రూ. 2 కోట్లతో అంచనాలు రూపొందిస్తూ ప్రభుత్వానికి పంపారు. దీంతో ప్రభుత్వం సిజిఎఫ్ ఫండ్ కింద రూ. 1.33 కోట్లు



మంజూరు చేసింది. అలాగే ఇంకోలు మండలం గంగవరం గ్రామంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు రూ. కోటి అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపగా రూ. రూ.66.67 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే చిన్న గంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయానికి మోటమర్రి రామ సుబ్బారావును సింగిల్ ట్రస్టీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.







## 'హరిహర వీరమల్లు' ఘన విజయం సాధించాలి

**మొదటి పేజీ తరువాయి** బుధవారం సాయంత్రం ఒంగోలులోని అద్దంకి బస్టాండ్ వద్ద నుండి రవి ప్రియ మాల్ వరకు కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం రవి ప్రియ మాల్‌లో ఏర్పాటు చేసిన భారీ కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ



డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పక్ష నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటింటికి సంక్షేమం.. గ్రామాల్లో అభివృద్ధి చేశాం

**మొదటి పేజీ తరువాయి** ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకం పథకాలు అమలు చేశామని ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయబోతున్నామని ప్రజలకు వివరించాలని తెలియజేశారు.

# భట్టిప్రోలు సర్పంచ్‌కు షోకాజ్ నోటీసు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు పంచాయితీ కార్యదర్శి విధులకు ఆటంకం కల్పిస్తున్నారని, కార్యదర్శి విధుల్లో జోక్యం చేసుకుంటూ రాజకీయ పెత్తనాన్ని సాగిస్తున్న భట్టిప్రోలు గ్రామ పంచాయితీ సర్పంచ్ దారా రవి కిరణ్మయికి బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. నోటీసులో తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు గ్రామ(ఎఫ్‌ఎపి) కార్యదర్శి మాంజీ నాయక్ మండలంలోని ఓలేరు గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయనను ఇటీవల భట్టిప్రోలు కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించడం జరిగింది. భట్టిప్రోలు గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి గ్రామ సర్పంచి భర్త దారా చెన్నయ్య తన విధులకు ఆటంకం కల్పించటమే కాకుండా, స్టాకు రూముకు తాళాలు వేసుకుని తన ఆధ్వర్యంలో పెట్టుకున్నారని, ప్రతి రోజు పారిశుధ్య సిబ్బంది హాజరు కూడా ఆయనే వేస్తున్నాడని, సిబ్బంది ఎక్కడికెక్కడికి పంపాలో ఆయనే నిర్ణయాలు చేస్తున్నారని,పంచాయతీ కార్యదర్శిగా ఉన్న తనకు ఎటువంటి భాధ్యతలు లేవన్నట్లు సర్పంచ్ భర్త వ్యవహరించటంపై ప్రస్తుత కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ నివేదించిన నేపథ్యంలో ఈమేరకు షో కాజ్ నోటీసు ఇస్తూ,15 రోజులలో సంజాయిషీ ఇవ్వకపోతే చట్ట ప్రకారం సర్పంచ్ పదవి నుండి తొలగించబడునని ఈరోజు బాపట్ల కలెక్టర్ సర్పంచ్ కు నోటీసు జారీ చేశారు.ఈ విధంగా తన కార్యదర్శి విధులకు ఆటంకం కల్పిస్తున్నారని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి, గ్రామ పంచాయితీల చట్టం 1994 సెక్షన్ 25 ప్రకారం మరియు జీవో నెంబర్ 4 పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి 2022 జనవరి 7 ప్రకారం పంచాయతీ కార్యదర్శులకు కొన్ని బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయా విధులలో పంచాయతీ సర్పంచి గాని ఉపసర్పంచ్ గాని వార్డు మెంబర్లు గానీ,పంచాయతీ కార్యదర్శి కి ఎటువంటి ఆటంకాలు కలిగించకూడదని ఉత్తర్వులో పేర్కొన్నారు. అటువంటి ఆటంకాలు కల్పించిన ఎడల పంచాయతీరాజ్ చట్ట ప్రకారం 194 సెక్షన్ 249(6) ప్రకారం సర్పంచిని ఎందుకు పదవి నుండి తొలగించకూడదు 15 రోజుల్లోపు లిఖితపూర్వక సంజాయిషీ ఇవ్వాలని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉత్తర్వు సంఖ్య. 423/2025/ఎ1/,తేదీ.18-7-2025 ద్వారా తెలియ వచ్చింది. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి,గ్రామ సర్పంచ్ కు ఈరోజు పోస్ట్ ద్వారా నోటీసులు జారీ అయినట్లు జిల్లా పంచాయతీ కార్యాలయం వర్గాలు తెలిపాయి.



## వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలతో అధిక దిగుబడులు రావడానికి కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ కోరారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రేపల్లె నియోజకవర్గం లోని వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులకు అందరు అందుబాటులో ఉంటూ ఈ పంట నమోదు లో అలసత్వం లేకుండా పని చేయాలని తప్పనిసరిగా పొరపాటు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రైతు చేత ఈ కేవైసీ చేయించి కౌలు రైతులకు కౌలు కార్డులు వచ్చే విధంగా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఏ లక్ష్మీ, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు,నాలుగు మండలాల ఏఓ లు , ఎఈఓ లు, విఏఏ లు, యంపిఈఓలు తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని ప్రమాదానికి గురైన పశువులకు వైద్యం అందించిన డాక్టర్ ప్రవీణ్

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం,పేటేరు గ్రామం వాకా సాంబ శివరావు అనే రైతు కు సంబంధించిన పశువుల చావిడి బుధవారం షార్ట్ సర్క్యూట్ కారణం గా అగ్ని ప్రమాదానికి గురి అయ్యి ఒక 7 నెలలు చూడి గేదే కాలి చనిపోయింది ఒక పాడి గేదే 2 సంవత్సరాల పడ్డ దూడ తీవ్ర కాలిన గాయలతో ఇబ్బంది పడుతుంటే మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ హుటా హుటిన ప్రమాదం జరిగిన స్థలానికి వారి సిబ్బంది తో వచ్చి కాలిన పశువులు కు అత్యవసర వైద్య సహాయం అందచేశారు.



## గుడిపాటిపల్లి పంచాయతీలో 'పొలం పిలుస్తుంది'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గుడిపాటిపల్లి మరియు పందువ నాగులవరం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం స్థానిక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తమ్మినేని శిల్ప మేడం పాల్గొన్నారు. వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ ప్రతి రైతు పంట వేసిన తర్వాత ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. అలాగే క్రాఫ్ ఇన్సూరెన్స్ ( ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన)లో ఆరు పంటలకు మన జిల్లాలో నోటిఫైడ్ క్రాప్స్ కింద ఇచ్చారు. కంది, సజ్జ, మినుము, వరి, ఎర్ర మిరప, పంటలకు నోటిఫైడ్ క్రాప్స్‌కు ప్రీమియం కట్టుకోవచ్చని తెలిపారు. రైతు కట్టవలసిన ప్రీమియం ఈ 5 పంటలకి జులై 31 వరకు, వరి పంటకి ఆగస్టు 15 అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకానికి అర్హత పొందాలంటే ప్రతి రైతు ఆధార్ భూమికి అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది వెంకట బ్రహ్మం, స్టీఫెన్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది అఖిల, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి చంద్రబాబు కృషి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పాలన చేస్తున్నారని, పేద ప్రజలు అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ ప్రోగ్రామ్ ను దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు బుధవారం దర్శి మున్సిపాలిటీ పరిధిలో దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ ఆధ్వర్యంలో 107, 108, 137 బూత్‌లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి, మున్సిపల్ చైర్‌పర్సన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి 17వ వార్డ్ అధ్యక్షులు, బొమ్మన బోయిన ఖాసీం, వార్డ్ కౌన్సలర్ వలి బాబు, బత్తుల శ్రీనాథ్, క్లస్టర్ ఇంచార్జ్ నారపుశెట్టి మధు, బూత్ కన్వీనర్ కంఠ రంగయ్య, కుటాల శ్రీను, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే పంటల బీమా సొమ్ము చెల్లించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతుల పంటలకు నష్టం వాటిల్లితే నష్టపరిహారం పొందేందుకు రైతులు బీమా కింద చెల్లించాల్సిన పంటల బీమాను ప్రభుత్వమే చెల్లించాలని వైసిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతుల పక్షంగా పంటల బీమాను భీమా కంపెనీలకు ప్రభుత్వమే చెల్లించేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పంటల బీమా సొమ్మును రైతులే చెల్లించాలని కోరటం దారుణమన్నారు. గత ప్రభుత్వాల్లో ఎకరాకు రూ 820 లు బీమా సొమ్ము చెల్లిస్తే విపత్తుల కారణంగా పంట నష్టం వాటిల్లితే ఇన్పుట్ సబ్సిడీ కింద పంటల భీమా వర్తించేది అన్నారు. ఆ విధానాలను ప్రభుత్వం అమలు చేయకుండా పంటల భీమాను రైతులే చెల్లించు కోవాలనడం సమంజసం కాదని రాము విమర్శించారు. రైతులకు ఖరీఫ్ సాగుకు ముందే రైతుల కు రైతు భరోసా పథకం చెల్లించేవారని,ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు పంటలు సాగు చేస్తున్న నేటి వరకు రైతు భరోసా పథకాన్ని అందించలేదన్నారు. తక్షణం ప్రభుత్వం రైతులకు అందించే అన్నదాత సుఖీభవ చెల్లింపులతో పాటు,పంటల బీమా పథకం సొమ్మును కూడా ప్రభుత్వమే చెల్లించాలని లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రైతు పక్షంగా పోరాటం చేస్తామని గోపాలం రాము హెచ్చరించారు.

## తెగుళ్లపై రైతులు అవగాహన కలిగి ఉండాలి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు తెగుళ్లపై అవగాహన కలిగి ఉండాలని సీజన్లో వచ్చు వ్యాధులపై రైతు సేవా కేంద్రం నందు సలహాలు తీసుకొని వ్యవసాయాన్ని మెరుగుపరచాలని అన్నారు. మండలంలో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతయ్య, వేములపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, కొండపురెడ్డి నాగిరెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, గాయం తిరుపాలు రెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పగడాల శ్రీనివాసులు రెడ్డి, బూచి రామకోటి రెడ్డి, పోలయ్య, వేములపాడు గ్రామ రైతులు, మహిళలు పాల్గొన్నారు.



## పంగులూరివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని జరుగుమల్లి పంచాయితీ పరిధిలో ఉన్న పంగులూరివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది అని కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కౌలు రైతులు రుణాలు కిసాన్ డోన్ రైతు గ్రూపు రుణాలు రైతులకు బ్యాంకు నందు అగ్రికల్చర్ గురించి వివరించారు. పీఎం కిసాన్ పథకం నందు ఎన్పీసీఎల్ ఆధార్ మార్పింగ్ బ్యాంక్ అకౌంట్ చేయించుకోవడం వలన సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ తెలిపారు.



## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని పాలేటిపాడు గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాల తప్పక పాటించాలని ఆ గ్రామపంచాయితీ సర్పంచ్ యోహాన్ తెలిపారు. బుధవారం పాలేటిపాడు గ్రామ సచివాలయంలో ఇటీవల బదిలీ అయిన సచివాలయం సిబ్బంది, వివిధ శాఖ అధికారులు ఇక్కడికి రావడంతో అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి ఏదో వచ్చాము వెళ్లిపోయాం అనే పద్ధతులు మానుకుని ప్రభుత్వం కేటాయించిన సమయం వరకు విధులు చేపట్టాలని ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ సచివాలయ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## నేడు కాలభైరవ స్వామి ఆలయంలో ఆషాఢ బహుళ అమావాస్య వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న కాలభైరవ స్వామి వారి దేవస్థానంలో గురువారం ఆషాడ అమావాస్య దేవస్థానంలో ఉదయం స్వామి వారికి అభిషేకాలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు బి.అంజనేయులు తెలిపారు. ఈ పూజల కొరకు వచ్చిన భక్తులందరికీ పి.విజయ్ కుమార్, నాదెండ్ల హరిణి, అమ్మనబోరు గ్రామానికి చెందిన వాళ్లు అన్న ప్రసాదం కార్యక్రమానికి దాతలు రావడం జరిగిందని నిర్వాకం తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## వ్యవసాయ శాఖ అధికారుల సమీక్ష సమావేశం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రెవెన్యూ అధికారులకు బుధవారం సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. సమావేశానికి మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహశీల్దారు ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌలు రైతు కార్డులు మరియు మ్యూటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని వి ఆర్వోలను తెలిపారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ గ్రీవెన్సుల గడువు 23 తో ముగుస్తుంది కావున విఆర్వోలు,గ్రామ వ్యవసాయ సహాయకుల తో సమన్వయం చేసుకుంటూ అర్హులైన ప్రతీ లబ్ధిదారుడు,పథకం ద్వారా లబ్ధి పొందేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ తన్నీరు అరుణ ఫణి కుమార్,ఏఇఓలు లక్ష్మీ ప్రసన్న, అఖిల,విఆర్వోలు,వి.ఎఎలు పాల్గొన్నారు.



## పెదపులివర్రు, సూరేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండలం లోని పెదపులివర్రు-సూరేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తమ పంటలకు భీమా చేయించు కోవాలని సూచించారు.వరి పంటకి ఎకరానికి రూ 800 ల ప్రీమియం చెల్లించటం ద్వారా రూ 40,000 ల వరకు భీమా పొందవచ్చు న ని తెలిపారు.ఆయా గ్రామాల్లో వెద పెట్టిన వరి పంట ను పరిశీలించారు.వెద పద్దతిలో వరి నాటిన రైతులకు తగు సూచలను అందించారు.నారుమడిలో పోషక లోపాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ లు కె.లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి అఖిల,విహెచ్ ఏ గోపి రాజు,నరేష్,గ్రామ రైతులు నీలా రమేష్,పరుచూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాన్విత పుట్టినరోజు వేడుకలో ఆకుపాటి

పామూరు, మేజర్న్యూస్: పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన గుత్తి మనోహర్ కుమార్తె మాన్విత తొలి పుట్టినరోజు వేడుక జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా టీడీపీ యువ నాయకుడు, పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి రాజ, నీరుకట్టు రసూల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## చెరగని చైతన్యం.. ఇంటింటా ఎర్రజెండా సందేశం

పామూరు, మేజర్న్యూస్: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల విజయానికి ఇంటింటా చైతన్యం సృష్టిస్తున్నారు సిపిఐ కార్యకర్తలు పామూరు మండలం విరాట్ నగర్ ప్రాంతంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ నాయకత్వంలో బుధవారం ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. శతాబ్ద పోరాట గాథల సాక్షిగా ఈ మహాసభలు చరిత్రలో నిలిపేలా ప్రజలంతా మద్దతు ఇవ్వాలి అని మౌలాలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రమణయ్య, పోలయ్య పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే మద్యం అమ్మకాలు జరపాలి



చీరాల రూరల్, మేజర్న్యూస్: మండల పరిధిలోన చీరాలలోని మద్యం షాపులు, రెస్టారెంట్, బార్‌ల నిర్వాహణకు సంబంధించి ప్రభుత్వానికి లైసెన్సు ఫీజు చెల్లింపులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ వారి నివేదికను అనుసరించి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లైసెన్సు ఫీజు చెల్లించని పక్షంలో వారి మీద ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోనబడును. ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు నాణ్యమైన మద్యం సరఫరాకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కల్తీ మద్యం గురించి ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక చీరాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్‌కి తెలియజేయాలన్నారు. లిక్కర్, బీర్ బాటిల్స్ అమ్మేటప్పుడు తప్పనిసరిగా మీరు బాటిల్ కాలపరిమితిని పరిశీలించాలన్నారు. కాలపరిమితి దాటినా బాటిల్స్ అమ్మితే అది చట్టరీత్యా నేరమాని వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అయన హెచ్చరించారు. మద్యం షాపులు, రెస్టారెంట్, బార్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ప్రభుత్వ వారి ప్రకటించిన షెడ్యూల్ టైంకి నిర్వహించాలని సూచించారు. ఎమ్మార్పి రేట్లకే మద్యం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ నియమ నిబందనలు పాటించని మద్యం షాపులు మరియు రెస్టారెంట్, బార్ మీద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం బెల్టు షాపుల నియంత్రణకు నిరంతరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది తో నిఘా ఉంచి వీలైనన్ని అక్రమ మద్యం కేసులు పెట్టటం జరుగుతుంద న్నారు. ఎవరికైనా అనుమానాలు ఉన్న, ఏదైన సమాచారం తెలిసిన యెడల వారు కంట్రోల్ రూమ్ నెం.14405కి కానీ స్థానిక చీరాల ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నెం.9440902495 కి సమాచారం ఇవ్వలన్నారు. ఈ సమావేశంలో సీఐ పి.నాగేశ్వరరావు, ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, బి.శ్రీహరి, ప్రోహిబిషన్, ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది లైసెన్సీలు, నౌకర్ నామ లు, ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## దోనేపూడి, చినపులివర్రు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



కొల్లూరు, మేజర్న్యూస్: కొల్లూరు మండల పరిధిలోని దోనేపూడి ,చిన పులివర్రుగ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి. నరేంద్ర బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో నరేంద్రబాబు గ్రామసభ నిర్వహించి గ్రామసభనందు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు పంట నమోదు రైతులు చేయించుకోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వం నుండి వచ్చే ఇన్పుట్ సబ్సిడీని పొందటానికి మరియు క్రాప్ ఇన్సూరెన్స్ చేపించుకోవడానికి రైతులు పండించిన పంటను అమ్మటం కొరకు ఈ పంట నమోదుతప్పనిసరి అని తెలియజేశారు. ఈరోజు నుండి ఈ పంట చేయడం జరుగుతుంది కావున మీ రైతు సేవ కేంద్రం ముందు సంప్రదించి ప్రతి ఒక్కరూ ఈ పంట చేసుకోవాల్సింది రైతులకు తెలియజేశారు. గ్రామంలోని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు అందించారు కౌలు రైతులు అందరూ కౌలు గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. కౌలు గుర్తింపు కార్డులు పొందిన రైతులు జె.ఎల్.జి గ్రూపులుగా ఏర్పడి బ్యాంకు నందు క్రాప్ లోన్ పొందుటకు వినియోగించాలని తెలియజేశారు.ఎద పద్ధతి వరి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎద పద్ధతులు కలుపు నివారణ గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారులు, విహెచ్ఎ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ



ఉలవపాడు, మేజర్న్యూస్: మండలం లోని ఉలవపాడు గ్రామంలోని దర్గా సెంటర్ పరిధిలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ ఆర్సిపి ఆధ్వర్యంలో బుధవారం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలి చర్ల ధనకోటి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తోకల కొండయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర పార్టీ బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ గణేషం గంగిరెడ్డి, కందుకూరు రూరల్ మండ లాధ్యక్షుడు ఈదర రమేష్,వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, నియో జవర్గ యూత్ అధ్యక్షుడు మద్దసాని నవీన్, నియోజవర్గ ఎంప్లాయిస్, పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం నియోజవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ రాధా మాధవి, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, జంపని అనురాధ, చేజర్ల వెంకట్రామిరెడ్డి, చింతం నిశాంత్ రెడ్డి, రాపూరి జాలరావు, రాయపాటి శివయ్య,సీతారాం రెడ్డి,రవీంద్రారెడ్డి, అమ్మనబ్రోలు శ్రీని వాస్,శ్రీనివాసులు, సన్నీ బోయిన సుధాకర్ మానం మానం సుబ్బారావు , ఎర్రజొన్న మాధవరావు, దస్తగిరి, తాటితోటి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం



వెలిగండ్ల, మేజర్న్యూస్: మండలంలోని జిల్లెల్లపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు 21 సంవత్సరల పాటు సేవలందించి బదిలీలలో భాగంగా పద్మాపురం ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన మాచర్ల హరి బాబునీ గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ముందుగా మేల తాళాలతో గ్రామ శివారు నుండి ఉత్సవం లాగా నృత్యాలు చేసుకుంటూ పూలు చల్లుతూ పురవీధుల్లో వేడుక వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు దాసు ప్రసాద్, దేవి రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల లక్ష్యంతో పనిచేయాలని విద్యార్థులు భవిష్యత్తే పరమావిదిగా పనిచేయాలని వారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలకల రత్తమ్మ, క్లస్టర్ హెచ్ఎం గౌసియా బేగం, టీచర్లు పివిఎన్ రవికుమార్, ముబీన, ప్రసాదు, తిరుపతిరెడ్డి, మూలే వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేషయ్య, పెనుమూల మాలకొండయ్య, బ్రహ్మారెడ్డి, చిన్న, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైన్సు ప్రదర్శనలకు రిజిస్ట్రేషన్లు చేయాలి: ఎంఈఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ఇన్ స్పైయిర్ సైన్సు ప్రదర్శనలకు సంబంధించి విద్యార్థులకు సెప్టెంబర్ 15వతేదీలోపు రిజిస్ట్రేషన్లు నమోదు చేయాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని అరివేముల, సి.ఎస్.పురం ఉన్నత పాఠశాలలు అదేవిధంగా ముండ్లపాడు, చింతలపాలెం, అరివేముల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఇఓ ముండ్లపాడు పాఠశాలలో విద్యార్థులకు సమకాలీన విద్యను భోదించడానికి యుఆకారం ఏర్పాటు చేసి విద్యను అందించడం అభినందనీయమని విద్యార్థులకు ముఖాముఖి బోధనకు అనుకూలమని అన్నారు. పాఠశాలల్లో ఇన్ స్పైయిర్ సైన్సు ప్రదర్శనలకు విద్యార్థుల నమోదు కంప్యూటరీకరణ చేయాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ఎంఇఓ సూచించారు.

## అభివృద్ధిలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు కీలకం

రేపల్లె, మేజర్న్యూస్: పట్టణ అభివృద్ధిలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం అత్యంత కీలకమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో పట్టణంలోని అన్ని వార్డుల్లో ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ. 30 లక్షల రూపాయల పురపాలక సంఘం బిపిఎస్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పట్టణంలోని1వ వార్డు, 28 వ వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, 6వ వార్డు కుప్పంవారి వీదిలో సిసి డ్రైనేజీ, 22వ వార్డు లో సిసి రోడ్, కల్వర్టు, 12,13,17,19 వార్డుల్లో కమ్యూనిటీ హాలు, సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. పట్టణ వాసులు నిత్యం ఎదుర్కొంటున్న రవాణా సమస్యలు, అధిగమించేందుకు మట్టి రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తుండటం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. ప్రజల సహకారం ఉంటే పనులు వేగంగా పూర్తి చేసేందుకు సాధ్యమవుతుందని చెప్పారు. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పరిసరాలు శుభ్రపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకా రామకృష్ణ, టిడిపి నాయకులు గోగినేని పట్టాభి రామారావు, గోగినేని శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ యార్లగడ్డ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ త్రిపురాంబ అమ్మవారికి శాకాంబరి అలంకారం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలోశా క్తెయ యుగాలనాడు స్వయంభూగా వెలసిన సుప్రసిద్ధ క్షేత్రం శైవక్షేత్రమైన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి అమ్మవార్లను ఆషాడ మాసంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ త్రిపురాంబ అమ్మవారిని భక్తులు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా పసుపు కుంకుమలతో పూజించి పట్టు చీరలు ధరింపజేసికూరగాయలతో పూలమాలలు నిమ్మకాయల దండలతో ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వన్నారాయణ శర్మ ధూపాటి పాలంక ప్రసాద్ శర్మ లు వేదమంత్రాలు చదువుతూ మేళతాళాల మధ్య అమ్మవారిని అలంకరింపజేసి భక్తులకు కన్నుల పండుగగా దర్శనం ఇచ్చే విధంగా దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఇమ్మడిశెట్టి వెంకటసుబ్బారావు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి అనిల్ కుమార్ సూపరింటెంట్ రంగరాజు దేవస్థానం సిబ్బంది అమ్మవారిని దర్శించి వచ్చిన భక్తులకు



సహాయ సహకారాలు అందించారు. మహాశివరాత్రి రోజున అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు మహిళలచే ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆషాడ మాసంలో మాస శివరాత్రి రోజున అమ్మవారికి శాకంబరి అలంకారం చేసి చీర సార పసుపు కుంకుమలు అందజేసేందుకు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, తన పార్టీ అన్యాయాలతో అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు గాజులు పూలమాలలు సారెను తలపై పెట్టుకుని వచ్చి సమర్పించుకున్నారు. అనంతరం సుదూర ప్రాంతాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు గాజులతో పూల మాలతో సమర్పించి కర్పూర నీరాజనా అర్పించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల వ.ల రాజు మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి నాగార్జునసాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు దేవినేని చలమయ్య పార్టీ సీనియర్ నాయకులు విశ్వనాథపురం మాజీ సర్పంచ్ కటికి ఏడుకొండలు, ధూపాడు మాజీ ఎంపీటీసీ ఆళ్ళనాసర రెడ్డి, దేవస్థానం పాలకమం డలి మాజీ సభ్యులు తెలిసేటి సూర్యనారాయణ, బాలనాసరు కంచు పాటికోటేశ్వరరావు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



## జియో ట్యాగింగ్ - ఫెన్సింగ్‌పై నాలుగు రోజుల శిక్షణ ప్రారంభం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కమిషనర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 23 నుండి 26 వరకు జరుగుతున్న భువన్ జియో టాగింగ్ ఫెన్సింగ్ పై శిక్షణ తరగతులు స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రం లో బుధవారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులను గూగుల్ దీక్షన సమావేశం ద్వారా రిటైర్డ్ అడిషనల్ కమిషనర్ డైరెక్టర్ ఇజీఎస్ మల్లెల శివప్రసాద్ ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 26 జిల్లాల నుండి 160 మంది మాస్టర్ ట్రైనర్లా శిక్షణ పొంది టెక్నికల్ సిబ్బందికి గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్‌కు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రం వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, ఆంధ్రప్రదే శ్ పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయ ఎస్ పి ఎం డి నరేంద్ర బాబు, ఐ, సి బి, ఈజీఎస్ ఏపీవో కే. స్వరూపా రాణి, ఐ,సిబి ఈసీ గిస్ ఎస్ టి ఆర్ టి జేవి సునీల్, ఈసీ సెక్యూర్ ఎస్‌టిఆర్ టిగౌరీ శంకర్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## రెవెన్యూ అంశాలపై పనితీరును వేగవంతం చేయాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ అంశాలు,పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి ఆధార్ వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్పులు చేర్పులను ఈనెల 25వ తేదీలోపు పూర్తి చేసి రైతుల వద్ద నుంచి నీటి తీరువా వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాల న్నారు. డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనక రాజు, సిపిఓ షాలేమ్ రాజు, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ లవన్న, మండల తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కండ్లేరు చెరువుకట్టకు మరమ్మతులు చేపట్టాలి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పుల్లలచెరువులో నెలకొన్న చిన్న కండ్లేరు చెరువుకు నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని బుధవారం సిపిఐ పార్టీ బృందం మండల అధ్యక్షులు కందుల వెంకటయ్య, డిప్యూటీ తాసిల్దార్ పుల్లారెడ్డి వారికి మెమోరియల్ అందజేశారు. సిపిఐ సీనియర్ నాయకులు టిసిహె చ్ చెన్నయ్య మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం వర్షాలు కురిసిన సందర్భంలో చిన్న కండ్లేరు చెరువు కట్టకు గండిపడి వృధాగా నీరు పోవడం జరిగింది. అప్పటి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి చెరువుకట్టును పరిశీలించి తాత్కాలికంగా గండిని పూడ్చడం జరిగింది. ఇప్పటికీ సదరు గండి నుండి నీరు లీకేజీ జరుగుతున్నది అప్పటి మంత్రి నిధులు కేటాయించి మరమ్మతులు చేస్తామని రైతులకు వాగ్దానం నీటి మూటలుగా మిగిలినది. చెరువు కుడి. ఎడమ తూములు మరియు చెరువు కట్టపై ఉన్న చిల్లకంపలను తొలగించి. చెరువు కట్ట అభివృద్ధి పనులు చేయాలని ఆయన అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, పుల్లలచెరువు సిపిఐ మండల కార్యదర్శి గురునాథం కంచర్ల గురవయ్య గౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధుల పథకాల అమలుపై తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరై జరుగుతున్న పథకాల అమలుపై బుధవారం నాడు కొమరోలు మండలంలోని కొమరోలు ముక్తాపురం పంచాయతీలలో కేంద్ర బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ జిల్లా స్థాయి అధికారుల బృందం ప్రభాత్ శర్మ, నందర్లాల్ గుర్జార్‌ల సహాయక బృందం కొమరోలు గ్రామపంచాయతీ, ముక్తాపురం గ్రామపంచాయతీలలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా చేపట్టిన పనులను పరిశీలించి, సంబంధిత రికార్డులను పర్యవేక్షించి, లబ్ధిదారులతో నేరుగా వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. వీటిలో ప్రధానంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ భద్రత పెన్షన్ల పంపిణీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వెలుగు సంక్షేమ పథకాలు, సిసి రోడ్ల నిర్మాణం, అన్ని పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీడీలు భాస్కరరావు, సుబ్బారావు, లక్ష్మిరెడ్డి, హౌసింగ్ డిఇ ఖదీర్ బాషా, స్థానిక పంచాయతీ ఈవో బ్రహ్మయ్య, ఏపీవో మహాలక్ష్మి, ఏఈలు సుబ్బారావు, కృష్ణారెడ్డి, ఏపీఎం రంగనాయకులు, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, వెలుగు సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామలయం పునర్నిర్మాణానికి నిధులు మంజూరు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్నగంజాం గ్రామం శ్రీఅన్నపూర్ణ థియేటర్ పక్కన గల శ్రీ సీతారాములయ పునర్నిర్మాణానికి పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు కృషితో మంజూరైన రొండు కోట్లు దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులు మంజూరు పత్రన్ని బుధవారం ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా అలయ అభివృద్ధి కమిటీ ఆలయ ధర్మకర్తలు మోటుమర్రి రామసు బ్బారావు, వలివేటి రామనుజం అందుకున్నారు. రొండు వందల సంవత్సరాల చరిత్ర గల శ్రీ సీతారాముల దేవలయ పునర్నిర్మాణానికి మం జూరైన రెండు కోట్లుల్లో మ్యాచింగ్ కాంట్రి భూషణ్ అరవైఅరు లక్షలు సిజిఎఫ్ నిధులు కోటి ముప్పై ముడు లక్షలు ముంజూరైనట్లు ఆలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు తెలిపారు. వీటిని దేవలయ జీర్ణోద్ధరణ,నూతన అలయనికి ఉపయోగించినట్టు తెలిపారు. దేవాలయ శాఖ సిజిఎఫ్ నిధులు ముంజూరుకి కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరి సంబశివరావు, ఆనం రామనారాయణరెడ్డికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య, వడ్లముడి సత్యం తదితరులు పాల్గొన్నారు.




## వి.బైలులో పీర్ల ఉత్సవాలు ముగింపు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మొహర్రం పండుగ నెలను పురస్కరించుకుని మండలంలోని వి.బైలు గ్రామంలో గత ఐదురోజులుగా నిర్వహిస్తున్న పీర్లపండుగ బుధవారం ఘనంగా ముగించారు. ఈసందర్భంగా మంగళవారం పీర్ల గ్రామోత్సవం అత్యంత వైభవంగా మేళతాళాలు తప్పెట్ల మధ్య ఊరేగింపు నిర్వహించి అగ్నిగుండ ప్రవేశం చేశారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం గుండంపూడ్చి గ్రామంలో వైభవంగా డిజెశబ్దాలు యువకుల కేరింతలు నృత్యాల మధ్య గ్రామంలో ఊరేగింపు నిర్వహించి తదుపరి పీర్లను స్నానాలకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో అన్నివర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో సందడి నెలకొన్నది.



## పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు, నల్లమడుగుల గ్రామాల్లో బుధవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు ఆయాగ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి పంటలు వేసిన ప్రతిరైతు ఈపంట నమోదు చేయించుకోవాలని అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన పథకం కింద కంది, సజ్జ, మినుము, వరి, మిర్చి,పంటలకు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలని వరికి ఆగస్టు 15వతేది వరకు మిగతా పంటలకు జులై 31వరకు భీమాప్రీమియం చెల్లించుకోవచ్చునని అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకానికి రైతులు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏవో మధుబాబు,ఎఇఓ పావలిశ్రీనివాసులు, సిబ్బంది యన్.రమేష్, కె.వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.



## యడవల్లి, గంటవానిపల్లి గ్రామాల్లో...

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. మిరప, పొగాకు పంటలు సాగుకు బదులుగా మొక్కజొన్న, మినుము, జొన్న పంటలు సాగు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామా లలో సాగు చేసిన పత్తి పంటను సందర్శించి తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్. ఏ.క్రిషవేణి, పట్టు పరిశ్రమ టిఏ నాగరాజు నాయక్, ఏఎంసి. ప్రతినిధి శ్యాం కుమార్, ఏపీ సీ.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలుశిక్ష, జరిమానా

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భార్య తో అసభ్యకరంగా ప్రవర్తించా దని భర్త అడిగినందుకు గాను ముద్దాయి అయిన పడవల వెంకటేశ్వరరావు హత్యాయత్నం చేసినాడని అభియోగంపై 6 సంవత్సరాల జైలు శిక్ష, రూ 25వేలు జరిమానా విధించినట్లు భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో ఆర్ కె జ్యువెలర్స్ షాప్ నడుపుకుంటూ ఉంటున్న ప్రతి భార్యను అసభ్యంగా ప్రవర్తిస్తుంటే అడిగిన భర్తపై హత్యాయత్నం చేసిన పడవల వెంకటేశ్వరరావును అప్పటి ఎస్సై ఇ.బాల నాగిరెడ్డి,రేపల్లె సిఐ పసుపులేటి వీరాంజనేయుల పర్యవేక్షణలో (112/2017)కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయిని రేపల్లె కోర్టులో హాజరు పరిచారు. బుధవారం రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్.పి.డి.వెన్నెల తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు.

సూర్య
www.suryaa.com



# కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి: సిఐ

దర్శి, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి తమ జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని దాని నెరవేర్చుకునేందుకు కష్టపడి చదవాలని దర్శి సీఐ వై.రామారావు సూచించారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉంటే- విజయం మీదేనని ఆయన అన్నారు. దర్శి సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు తాళ్ళూరు మండలాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలను విస్తృతంగా సందర్శిస్తూ దర్శి సిఐ వై.రామారావు , విధ్యార్థులకు మంచి, చెడుల మీద అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి, ఓటీపీ చెప్పకండి, ఫేక్ లింకులు తాకకండి, ఫేక్ లోన్ యాప్స్ డౌన్‌లోడ్ చేయకండి, డిజిటల్ అరెస్ట్ అంటూ వచ్చే కాల్స్/మెసేజ్లను నమ్మవద్దు, బ్యాంక్ పేరుతో వచ్చిన మెసేజ్



నిజమైనదా కాదా పరిశీలించండి, సోషల్ మీడియాలో ఫేస్బుక్ ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ మోసాలు జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయలని కోరారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి, చదువుకు, భవిష్యత్తుకు ప్రమాదకరం. దానివల్ల జీవితమే నాశనం కావచ్చు. దూరంగా ఉండండి. రోడ్డుపై సురక్షితంగా ఉండాలి, మైనర్లు వాహానాలు నడపకూడదు, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పకుండా వాడాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 112 కాల్ చేయండి వెంటనే పోలీస్ సాయం అందుతుంది, యువత మీరు సమాజానికి ఆస్తి అవ్వాలి. మీ మంచినడవడితో మీరు సమాజానికి ఆదర్శంగా నిలవాలి. టెక్నాలజీని జాగ్రత్తగా వాడండి, సరిగ్గా వాడితే మీకు ఉపయోగపడుతుంది. కానీ జాగ్రత్తలేకుండా వాడితే మోసపోవచ్చు, జాగ్రత్త అని సిఐ రామారావు తెలిపారు.

## జాతీయ జెండా ప్రదర్శనలో వాసవి క్లబ్ నేతలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 3600 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన కార్యక్రమంలో సంతనూతలపాడు వాసవి క్లబ్ నేతలు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల. రామకృష్ణ, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్య ప్రకాష్ రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్లు కొంజేటి వెంకట సురేష్‌బాబు, కనమర్లపూడి హరి ప్రసాదరావు తదితరులు ఆధ్వర్యంలో ఒంగోలులో ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు, సంతనూతలపాడు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, సెక్రెటరీ వేమూరి ఆంజనేయులు, కోశాధికారి పామిడి సుధాకర్, గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు జి.బదిరి నారాయణ తదితరులు భారీ జాతీయ జెండా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై ఎన్‌సిసి క్యాడెట్లకు అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆపరేషన్ సింధూర్‌పేరుతో ప్రత్యర్ధి దేశ తీవ్రవాదుల దాడిని భారతదేశ సైన్యం ఎలా ఎదుర్కుందో ఎన్.సి.సి క్యాడెట్లకు వివరించారు. 34ఏ ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలుకు చెందిన కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ మోహన్ ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కాలేజిలో ఆపరేషన్ సింధూర్ పై అవగాహన కల్పించారు. కళాశాలలోని విశ్వేశ్వరయ్య సెమినార్ హాలులో బుధవారం ఈ కార్యక్రమం జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి తెలియజేశారు. అసలు జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? పెహల్గామ్‌లో అటాక్స్ ఎలా జరిగాయో వివరించారు. ఈ కార్యక్రమంలో క్విస్‌కళాశాల ఎన్ సీసీ క్యాడెట్లతో పాటు క్విస్‌స్కూల్ ఎన్ సీసీ క్యాడెట్లు, వివిధ కళాశాలలకు చెందిన 400మంది ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరయ్యారు.

## జవహర్ ఫ్లెక్సీలను తొలగించిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి: సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్: తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం పశివేదల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కె.ఎస్.జవహర్ అభినందన సభ కార్యక్రమానికి ఆహ్వానం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, ధ్వంసం చేసిన వారిని తక్షణమే శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావులు సంయుక్తంగా ఖండించారు. బుధవారం ఒంగోలు అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 20న పశివేదలలో జరిగిన ఈ సంఘటనపై పోలీసు ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి, ఫ్లెక్సీలు ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దె త్యాగరాజు, కొలకలూరి. విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్,సురేష్, కోటి,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గురువుల విశిష్టత పై అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని బండ్లమూడి గ్రామంలో కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా కౌమర దశలో ఉన్న బాలబాలికలకు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ, సాధికార అధికారిణి సువర్ణ ఆధ్వర్యంలో సిడిపిఓ ఇవాంజీలిన్ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా కార్యక్రమం చేయడం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ విభాగం, న్యాయ మరియు పరివీక్షణ అధికారి బి రత్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని 11 నుంచి 14 సంవత్సరాలు మరియు 15 నుంచి 18 సంవత్సరాలు లోపు బాల బాలికలకు లింగ వివక్షత, సంపూర్ణ ఆహారం ఆరోగ్యం, బాల్యవివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా,బాలల చట్టాలు, బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా కలిగే ఉపయోగాలు, గురువుల యొక్క విశిష్టత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి హై స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ఐటిఐ, పాలిటెక్నిక్ కాలేజీలలో జరుగుతుందని తెలిపారు. చీమకుర్తి ఎస్ఐ ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. బాలల సంరక్షణ అధికారి శ్రీమతి శ్రీలక్ష్మి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై, బాలలు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. హై స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ శాస్త్రి, నోడల్ టీచర్ శ్రీమతి విశ్వభారతి, శ్రీ శామ్యూల్ రాజ్ డిసిపియు, ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ పి.నాగలక్ష్మి, సిహెచ్ శైలజ, స్కూల్స్ సిబ్బంది మరియు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ద్విచక్రవాహనాలు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి,పామూరు సీఐ భీమ నాయక్, కొండేపి సీఐ సోమశేఖర్ ,కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ ,కనిగిరి ట్రాఫిక్ ఎస్ఐ టి ప్రసాద్ రెడ్డి ల ఆధ్వర్యంలో కనిగిరి, పామూరు, కొండేపి పోలీస్టేషన్ లకు 3 ద్విచక్ర వాహనాలు బుధవారం అందజేశారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ద్విచక్ర వాహనాలు అందజేసినట్లు డిఎస్పీ సాయి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. టౌన్లలో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించి ప్రజలు తమ వాహనాలతో రోడ్డుపై సులభంగా, సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు వీలుగా, అధునాతనమైన సౌకర్యాలు కలిగి ఉండే మూడు ట్రాఫిక్ ద్విచక్ర వాహనాలను కనిగిరి సబ్ డివిజన్‌కు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు .ద్విచక్ర వాహనాల ద్వారా సమర్ధమైన సేవలు అందించేలాగా పనిచేయాలని తెలిపారు.



## కలుజువ్వలపాడు, ఓబాయపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు, ఓబాయపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.జోష్నాదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ అన్నదాత సుఖీభవ అర్హులైన జాబితాలో మిస్ అయినటువంటి రైతులు వారి రైతు సేవ కేంద్రం సిబ్బందిని కలిసి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసుకోవడానికి జూలై 23 తారీకు ఆఖరి తేదీగా ప్రకటించారని తెలియజేశారు. అదేవిధంగాఎన్పీసీఐ ఆధార్ లింకు లేనటువంటి జాబితాను కూడా ప్రచారం చేయడానికి సిద్ధం చేసినట్లు తెలియజేశారు. ఆ జాబితాలో ఉన్న రైతులందరూ వారి ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్‌తో లింక్, చేయించుకోవాలని తెలియజేశారు. ఎన్పిసిఐ లింక్ చేసుకున్న రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ నగదు జమ అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ బొప్పాయి పంట వేసుకున్న రైతులకు మొదటి సంవత్సరం పెట్టుబడికి ఎకరాకు 45 వేల రూపాయలకు గాను రూ.18వేలు సబ్సిడీ, రెండవ సంవత్సరమునకు రూ.30వేలు పెట్టుబడికి రూ.12వేలు సబ్సిడీ ఇవ్వబడునని తెలియజేశారు. బొప్పాయి సాగు చేసే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, విహెచ్ఎ సుస్మిత, ఏఎంసీ పొదిలి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని కనిగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ జైను లాబ్దిన్ అన్నారు. మండలంలోని గురవాజిపేట గ్రామంలో ఆత్మ సౌజన్యంతో భూసార సంరక్షణ, మట్టి నమూనాల తయారీ పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని తెలియజేశారు.కార్యక్రమంలో పామూరు వ్యవసాయాధికారి అబ్రహం లింకన్, ఆత్మ బిటిఎం సిహెచ్ సురేఖ, వ్యవసాయ విస్తరణాధికారి మాల్యాద్రి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కెటిసి పాపారాయుడు



కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలులోని విజయ పిజి కాన్ఫరెన్స్ హాలులో ప్రకాశం జిల్లా నూతన కమిటీ సమావేశం డాక్టర్ వెన్నపూస బ్రహ్మా రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనిగిరి పట్టణానికి చెందిన కెటిసి స్టడీ సర్కిల్ అధినేత డాక్టర్ కెటిసి పాపారాయుడును ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా పాపారాయుడు మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో పెంపొందించడం లో, అజ్ఞానం, మూఢ నమ్మకాలపై గ్రామాలలో తిరిగి అవగాహన కల్పిస్తానని తెలిపారు. తనకు జిల్లా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



పొదిలి, మేజర్‌న్యూస్ : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉంటూ, కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండేలా భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు కోరారు. బుధవారం స్థానిక విశ్వనాథపురం లోని ఆల్ఫా స్కూల్లో విద్యార్థులకు మారకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కష్టపడి చదువుకొని ఉన్నత స్థితిలో నిలిచి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం యాజమాన్యం సీఐ, ఎస్సైలకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేల్పుల వెంకట్, సీనియర్ స్టాఫ్ బరిగే ఏడుకొండలు, కోటిరెడ్డి, కెల్లంపల్లి నజీర్, ప్రి స్కిల్లా, శశికళ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.